بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3 సంచిక 24

వార్షిక చందా 500/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

14 జూన్ 2018, 29 రమజాన్ 1439 హి.ఖ, 14 ఏహ్సాన్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَھۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡہِ الۡقُرۡاٰنُ ھُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡھُدٰی وَالۡفُرۡقَانِ ۚ فَمَنۡ شَھِدَ مِنۡکُمُ الشَّھۡرَ فَلۡیَصُمۡہُ ؕ (سورۃ البقرہ:186)

" మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశాలతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరించబడెను. కనుక మీలో ఎవరైన ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. "

**(బఖ్రహ్ :186)**

**అల్లాహ్‌కు భయపడుచు అతనిని చూచునట్లుగా వినయ విధేయతలతో ఐదు సమయముల ప్రార్థనలు సల్పుము. ఉపవాస వ్రతమును అల్లాహ్ కొరకే పాటించుము. విధిదానము (జకాత్) యోగ్యత గలవాడు విధిగా దానము చేయవలెను. హజ్ చేయుటకు అర్హుడైనవాడు, అవరోధములు లేకున్నచో తప్పక హజ్ చేయవలెను. పుణ్యకార్యము ఆచరించుము. దుర్మార్గమును విసిగి వేసారి విడిచిపెట్టుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ప్రపంచము ఆపదలకు నిలయం. ఆపదల నిర్మూలనకు మీరు సత్యవాదులై అల్లాహ్‌తో సబంధము లేర్పరచుకొనుము. ఆకాశము నుండి ఆదేశము రానిదే ఎట్టి ఆపద భూమిపై పుట్టదు. ఆకాశము నుండి అనుగ్రహం దిగనిదే ఏ ఆపద దూరము కాదు. కనుక మీరు కొమ్మలను విడిచి వేరును పట్టుకొనుటలో తెలివిని ఉపయోగించుము. ఔషదము, ఉపాయములు నిషేదములు కావు. కాని వాటిని విశ్వసించుట నిషేదము. అల్లాహ్ కోరినదే జరుగును. అల్లాహ్‌ను నమ్ముకొను స్థానమే గొప్ప స్థానము. ఖుర్ఆన్‌ను వీపుల వెనుక పడవేయకుము, దీని యందే మీ జీవితము గలదు. ఖుర్ఆన్ ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితము కంటే ఖుర్ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశమునందు అగ్రగణ్యులు.సర్వ మానవులగు భూమియందు ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల మధ్యవ్యర్తి, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరొకరు లేరు. ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. ఆకాశమునందు మీరు విముక్తి పొందిన వారితో పరగణించగోరినచో ఇతరులను అతని కంటే గొప్ప వారని భావించకుము. విముక్తి మరణాంతము లభించునది కాదు. వాస్తవ విముక్తి ఈ ప్రపంచమునందే తమ కాంతిని వెదజల్లును. విముక్తులేవరు?. అల్లాహ్ సత్యవంతుడు, ఉన్నాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ప్రాణులందరికి మధ్యవర్తిత్వము జరుపువవారని అతనికి సమాస్థానము గల మరో ప్రవక్త గాని, ఖుర్ఆన్ స్థానమునందుకొను మరొగ్రంథము గాని ఆకాశము క్రింద లేదని, సదా జీవించి ఉండాలని అల్లాహ్ ఎవరిని కోరలేదు, కాని ఈ గౌరవప్రదమైన సందేశహరుడు జీవించి ఉన్నాడని నమ్మినవాడు విముక్తుడు. అతడు సదా జీవించివుండుటకు అల్లాహ్ అతని ఆధ్యాత్మిక కార్యలను శాసనాలను పునరుత్థానము వరకు జారి చేసి ఉన్నాడు. ఫలితముగా ఇస్లామ్ భవన నిర్మాణపూర్తికై తప్పనిసరిగానున్న ఈ మసీహ్ మౌవూద్‌ను ప్రపంచమునకు పంపెను. మోసెస్ పరంపరకు నొసంగిన విధముగా ముహమ్మద్ పరంపరకు ఆధ్యాత్మిక రూపమందు ఒక మసీహ్‌ను పంపక పూర్వము ప్రపంచం అంతముకానిదై ఉండును. దీనినే ఈ సూక్తి సూచించును. **ఇహ్‌దినస్సిరాతల్ ముస్తకీమసిరాతల్లజీన అన్ అమ్త అలైహిం** పూర్వికులు పోగొట్టుకొనినది మోసెస్ పొందెను. మోసెస్ పరంపర పోగొట్టుకొనినది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పొందెను. ముహమ్మద్ పరంపర మోసెస్ పరంపర స్థానము నందుగలదు. కాని వైభమునందు వెయ్యిరెట్టు అధికముగా నున్నది. మోసెస్ పోలికలుగల వాడు మోసెస్ కంటే అత్యున్నతుడు. మోసెస్ తరువాత పరునాల్గవ శతాబ్దిలో ఏసు పుట్టినప్పుడు యూదుల పరిస్థితి ఎట్లుండెనో ఇప్పుడు మసీహ్ మౌవూద్ పుట్టినప్పుడు ముస్లిముల పరిస్థితి ఆ విధముగానే ఉండును. సహృదయుడై నన్ను నమ్మినవాడు, మనస్ఫూర్తిగా నా అనుచరుడైనవాడు, తన సంకల్ప కోరికలను వీడి నా విధేమతతో వచ్చినవాడు ఈ ఆపద సమయమునందు నా మధ్యవర్తిత్వమునకు అర్హుడు. ఓ నా అనుయాయులారా! నా అనుయాయులుగా తమను పరిగణించు ఓ జనులారా!అల్లాహ్‌కు భయపడి అతని మార్గమునందు నడిచినప్పుడే మీరు నా అనుయాయులుగా పరిగణింపబడుదురు సుమా!. అల్లాహ్‌కు భయపడుచు అతనిని చూచునట్లుగా వినయ విధేయతలతో ఐదు సమయముల ప్రార్థనలు సల్పుము. ఉపవాస వ్రతమును అల్లాహ్ కొరకే పాటించుము. విధిదానము (జకాత్) యోగ్యత గలవాడు విధిగా దానము చేయవలెను. హజ్ చేయుటకు అర్హుడైనవాడు, అవరోధములు లేకున్నచో తప్పక హజ్ చేయవలెను. పుణ్యకార్యము ఆచరించుము. దుర్మార్గమును విసిగి వేసారి విడిచిపెట్టుము. అల్లాహ్‌కు భయపడక చేసిన ఏ కార్యము అల్లాహ్ వరకు చేరదని జ్ఞప్తియందుకొనుము. ప్రతి పుణ్యకార్యమునకు మూలము అల్లాహ్ భయమే. దీనిని దృష్టియందుంచుకొని చేయు ప్రతి పుణ్యకార్యము వ్యర్థము కాదు. పూర్వపు విశ్వాసము వలె మిమ్ముకూడ వివిధ దు:ఖములతో ఆపదలతో పరీక్షించుట తప్పనిసరి. కనుక జాగ్రతా! ఆకాశముతో మీ అవినాభావ సంబంధమున్నంత వరకు భూమి మిమ్ము ఏమియును చేయలేదు. మీకు హాని కల్గిన అది శత్రువులతో గాకా మీ చేతుల తప్పిదముల ఫలితమే. మీ గౌరవ మర్యాదలు భూమియందు మంటగలసినచో అల్లాహ్ ఆకాశమునందు మీకు తరగని అసాధారణ గౌరవ మర్యాదలొసంగును. కనుక మీరతనిని విస్మరించకుము. మీకు దు:ఖములు కలిగి, మీ కోరికలు అనేకములు నెరవేరక పోవచ్చును. అట్టి సమయములలో నిరాశపడి దు:ఖించకుము. మీరు అల్లాహ్ మార్గమునందు ఉన్నదీ లేనిదీ తెలుసుకొనుటకు అతడు మిమ్ము పరీక్షించవచ్చును. ఆకాశము నందు దేవదూతలు మిమ్ము ప్రశంసించ గోరినచో తన్నులుదిని సంతోషించుము. తిట్లుతిని కృతజ్ఞతలు తెలుపుము. అపజయాలకు గురైనప్పుడు సంబంధమును త్రెంచుకొనకుము. మీ వర్గము అల్లాహ్ అంతిమ వర్గము. కనుక మీరు ఉన్నత స్థాయి సత్కార్యములు చేయుము. మీలో నుండి వెనుకబడిన వాడు పనికి రాని వానిగా సంఘము నుండి బహిర్గతుడగును. ఆశతో మరణించును. అల్లాహ్‌కు ఎట్టి నష్టము కల్గించలేదు. మీ అల్లాహ్ నిజముగా ఉన్నాడని నేను ఆనందముతో మీకు తెల్పుచున్నాను. సర్వ మానవులు అతని సృష్టి కాని అతనిని ఎన్నుకొనువాడినే అతడు ఎన్నుకొనును. అతని వద్దకు పోవువాని వద్దకు అతడు వచ్చును. అతనిని ఆదరించిన వానిని అతడు గౌరవించును. సత్కరించును. కనుక మీరు స్వీకరించబడుటకు మీ నాలుకలను, మీ కన్నులను, చెవులను పవిత్రముగా చేసికొని అతని వద్దకు నిర్మల హృదయులై పరుగెత్తుము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-15).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :- (మిస్మరిజం)**

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు మిస్మరిజ ప్రభావంను గూర్చి ఇట్లు తెల్పిరి. శ్రద్ధ విద్య (మిస్మరిజం) అనగా ఏమిటి? కొన్ని ఆటల పేరు మాత్రమే. కాని భూమ్యాకాశములను మార్చివేయ గల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు పూర్వమే బరాహీనె అహ్మదియ్య వ్రాసియుండిరి. అది సత్పురుషులలో పండితులలో చాలా ప్రాచుర్యం పొందినది. పీర్ మన్జూర్ అహ్మద్ గారు, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి తండ్రి సూఫీ అహ్మద్ జాన్ గారు ఆ కాలములో దైవప్రసన్నులలో స్థానము పొందియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరపత్రమును చదివిన తర్వాత వారు ఉత్త ప్రత్యుత్తరమును వారి (అ)తో ప్రారంభించిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో ముందుగానే నాకు తెలుపగలరని వారు కోరికను వ్యక్తపరచిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా పర్యటించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించినది. సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండగా సూఫీ అహ్మద్ జాన్ గారు కూడ వెంట వచ్చిరి. ఆ కాలంలో వారు (సూఫీ అహ్మద్ జాన్ గారు) రత్తర్ ఛత్తర్ వారికి అభిమానులై యుండిరి. ఆ కాలములో (వారు మాట్లాడుచున్న కాలములో) రత్తర్ ఛత్తర్ గారు భారతీయ మహాపురుషులలో చాలా గొప్ప స్థానము కలిగియుండిరి, ఆయా ప్రాంతములో ఖ్యాతి పొందియుండిరి. దైవభీతి, భక్తి శ్రద్ధలతో పాటు వారు శ్రద్ధ (మిస్మరిజం) విద్యలో చాలా నైపుణ్యము కలిగియుండిరి. వారు (పీర్ గారు) నమాజ్ చదివినప్పుడు వారి కుడి ఎడమల వైపు అనేకులు రోగులు వరుసలలో కూర్చునేవారు. నమాజ్ తర్వాత వారు సలాం త్రిప్పినప్పుడు కుడి ఎడమ ఊదేవారు కూడ. (దీని ప్రభావము పడేది. శ్రద్ధ విద్య (మిస్మరిజం) ప్రభావముండదు) తద్వారా రోగులకు స్వస్థత కలిగేది.

సుమారుగా సూఫీ అహ్మద్ జాన్ గారు పన్నెండు సంవత్సరములు ఈ పీర్ గారి శిష్యరికములో ఉండిరి, విందు తరువాత తిరుగు ప్రయాణంలో సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇట్లు విన్నవించుకొనిరి. నేను చాలా సంవత్సరములుగా రత్తర్ ఛత్తర్ వారికి సేవ చేయుచున్నాను. పలితముగా వారి నుండి నాకు చాలా శక్తి లభించినది. నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై నేను శ్రద్ధ వేసినచో (మిస్మిరిజం చేసినచో) అతడు అప్పటికిప్పుడే పడిపోవడంను చూడగలరు. ఇది వినగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలిచి, తన కర్ర కోణముతో భూమిపై ఒక చిహ్నమును ఏర్పరచుచు ఇట్లనిరి. (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రత్యేక ఉద్రేక స్థితి ఏర్పడినప్పుడు ఏదో తవ్వుచున్నట్లు ఇలా భూమిపై నిదానముగా తన కర్రను రాకేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిరి. ) సూఫీ గారు! అతడు పడిపోయినచో దీనితో మీకేమి ప్రయోజనము కలుగును? అతనికేమి ప్రయోజనము కలుగును ? వారు (సూఫీ గారు) నిజముగనే దైవ సన్నిహితులు అయినందున అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెను. అందుకే ఈ విషయము వినగానే వారు చాలా ప్రభావితులైరి. ఫలాతముగా వెంటనేవారు నేటినుండి నేను ఈ విద్య నుండి పశ్చత్తాపము తెలుపుచున్నానను, ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకర్థమైనదని అభిప్రాయపడిరి. అనంతరం ఈ విద్య ఇస్లాంకు ప్రత్యేకమైనది కాదు, ఎవరైనా హిందువు, క్రైస్తవుడు ఈ విద్యలో నైపుణ్యం పొందగోరినచో పొందవచ్చును. అందుకే నేటి నుండి నా అభిమానులు ఎవరు కూడ దీనిని ఇస్లాం భాగముగా భావించకూడదు. కాని ప్రాపంచిక విద్యగా బావించి చేయదలచినచో చేయవచ్చునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక కరపత్రము జారీ చేసిరి.

మరొక సందర్భములో మిస్మరిజం శక్తి ముందు విశ్వాస సంకల్ప శక్తి ఏ స్థాయిని కలిగి యుండునో తెల్పుచూ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మిస్మరిజం శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట నిలువలేదు. అల్లాహ్ తాలా ప్రసాదించిన సంకల్ప శక్తిలో మానవుని సంకల్పశక్తిలో చాలా వ్యత్యాసముండును. (ఏ మస్జిద్‌లో వారు ఖుత్బా ఇచ్చుచుండిరో ఇట్లనిరి) ఇదే మస్జిద్ ముబారక్‌లో అనగా పై కప్పున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చునే వారు. ఒక సారి వారు సమావేశములో ఉపస్థితులై యుండగా లాహొర్‌లో ఏదో ఒక కార్యాలయములో కోశాధికారిగా పని చేయుచున్న ఒక హిందువు వ్యక్తి మిస్మరిజంలో చాలా ప్రావీణ్యతను కల్గి ఉండేవాడు. నేను మిర్జా గారి మీద మిస్మరిజం చేయడంతో వారు సమావేశములో నృత్యము చేయుదురు, తద్వారా (నవూజుబిల్లాహ్) ప్రజల ముందు వారికి అవమానము జరుగునని ఒక వివాహ బృందముతో అతడు ఖాదియాన్‌కు వచ్చెను. ఈ సంఘటనను స్వయముగా ఆ హిందువు ఒక అహ్మదీకి వినిపించెను. ఈ పుస్తకము ఫలానా హిందువుకు ఇవ్వగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహొర్‌కు చెందిన ఈ అహ్మదీతో తన పుస్తకమును పంపిరి. ఆ అహ్మదీ మిత్రులు ఆ పుస్తకమును ఆ హిందువుకు అందించిరి. హజ్రత్ గారు తమ పుస్తకము మీకెందుకు పంపినారు, మీకు వారితో గల సంబంధమేమిటని అతనితో ప్రశ్నించిరి. అప్పుడు ఆ హిందువు తన సంఘటన వినిపించెను. నాకు మిస్మరిజంలో ఎంత పైపుణ్యత గలదనగా నేను ఒక తాంగాలో కూర్చొని ఒక వ్యక్తిపై శ్రద్ధ వేయగా నేను శ్రద్ధ వేసిన వ్యక్తి తాంగా వెనుక పరుగెత్తుకుంటూ వచ్చును. వాస్తవానికి నేను తెలియదు అతడు నాకు తెలియదు. ఇంకా అతడిట్లు తెలిపెను. ఆర్యా మతమునకు విరుద్ధముగా అనేక పుస్తకములు వ్రాసినారని మిర్జా గారి గురించి ఆర్యులు, హిందువుల నుండి నేను వినియుంటిని. నేను మిర్జా గారి మీద మిస్మరిజం ద్వారా ప్రభావము వేయుదనని సంకల్పించితిని. వారు సమావేశములో కూర్చొనియుండగా వారిపై శ్రద్ధ వేసి వారి అభిమానుల ఎదుట వారికి అవమానము కలిగింతునని తలచి. నేనొక వివాహము సందర్భమున ఖాదియాన్ వెళ్లినాను. సమావేశము జరుగుచుండెను. ద్వారము వద్ద కూర్చొని నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. వారు (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను శ్రద్ధ వేయగా ఎలాంటి ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టినదని నేను భావించితిని. అందుకే గతము కంటే అధికముగా నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. అయినను వారిపై ఎలాంటి ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నమైయుండిరి. వారి సంకల్పశక్తి ఇంకా గట్టిగా యున్నదని నేను ఆలోచించితిని. కనుక నాకు తెలిసినదంతయును ఉపయోగించి నా సర్వ శక్తిని ఉపయోగించినాను. కాని నేను నా శక్తినంతటిని ఉపయోగించి కూర్చొనగా ఒక పులి నా ముందు కూర్చొని యున్నది, అది నాపై దాడు చేయదలచినట్లు నేను చూచినాను. (ప్రతి సారి ఒక పులి కనిపించేది. కాని చివరి సారి ఆ పులి దాడి చేయదలచినదని కూడ ప్రస్తావన గలదు. ఏది ఏమైనపకప్పటికి అతడిట్లనెను.) నేను భయపడి నా పాదరక్షలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తన అనుచరులకు సూచించిరి. అందుకే ఒక వ్యక్తి మెట్ల నుండి నా వెనుక క్రిందికి దిగెను. అతడు మస్జిద్ సమీపములో యున్న కూడలిలో నన్ను పట్టుకొనెను. అప్పుడు నేను చాలా భయానికి గురి అయినందున పట్టుకొనువారితో నేనిట్లంటిని. నా మెదడు పని చేయడం లేదు, ఇప్పుడు నన్ను వదిలిపెట్టుము. తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదునని మొరపెట్టుకోగా అతన్ని వదిలివేయబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వ్రాస్తూ, నాతో పొరపాటు జరిగినది, నేను మీ స్థాయిని గుర్తించలేక పోయినానని కనుక మీరు నన్ను క్షమించగలరని కోరిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. మియా అబ్దుల్ అజీజ్ ముఘల్ లాహొర్ వారు ఇట్లు వినిపించేవారు. (వారి వంశీయులైన అనేకులు ఇక్కడ కూడ యున్నారు) మిర్జా గారికి మిస్మరిజం తెలుసు, ఈ విద్యలో వారు నీ కంటే ఎక్కువున్నారని నీవెందుకు భావించలేదని నేను ఆ హిందును అడిగినాను. అతడిట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మిస్మరిజం కొరకు శ్రద్ధ అనివార్యము. ఈ పని పూర్తి నిశ్శబ్దము, మౌనమును కోరును. కాని మిర్జా గారు మాట్లాడుచుండిరి. అందుకే వారి సంకల్పశక్తి పృథ్వీది కాక ఆకాశానిదని నేను గ్రహించినానని సమాధానం ఇచ్చిరి.

# జుమా ప్రసంగము

నేడు అనుచరులైన కొందరి గురించి నేను ప్రస్తావింతును. మొదట హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ గురించి ప్రస్తావించెదను. అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె ఉమయ్యా వారి తల్లి బంధుత్వములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్తమ్మ అయ్యేవారు. ఈ విధముగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మేనరికం కలిగివుండిరి. అర్ఖమ్ గారి గృహమునకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పోకముందే వారు ఇస్లాం స్వీకరించిరి.

ఇది కేంద్రముగా నిర్ణయించక ముందే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ ఇస్లాంను స్వీకరించెను. అయినా కూడ ఖురైష్ అన్యారాధకుల హింసలతో వారి కుటుంబము కూడ సురక్షితముగా లేకుండెనని కొన్ని ఉల్లేఖనాలు తెల్పుచున్నాయి. వారు తమ ఇద్దరు సోదరులైన హజ్రత్ అబూ అహ్మద్, ఉబైదుల్లాహ్, తమ సోదరీమణులు హజ్రత్ జైనబ్ బిన్తె జహష్, హజ్రత్ ఉమ్మె హబీబహ్, హమ్న బిన్తె జహష్‌తో కలిసి రెండు సార్లు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. వారి సోదరుడు ఉబైదుల్లాహ్ ఎబిసీనియాకు చేరుకొని క్రైస్తవ ధర్మమును స్వీకరించెను. ఆ తరువాత క్రైస్తవుడిగానే మృతి చెందెను. కాని వారి భార్య హజ్రత్ ఉమ్మే హబీబా బినత్ అబూసుఫ్యాన్ మక్కాలో ఉండానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వివాహం చేసుకొనిరి.

ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. బనూ జహష్ బిన్ రియాబ్ మక్కా నుండి ప్రస్థానము చేసినప్పుడు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ వారి గృహమును అమర్ బిన్ అల్ఖమ ద్వారా విక్రయించిరి. ఈ వార్త మదీనాలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌నకు చేరగా వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలిపిరి. బదులుగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబ్దుల్లాహ్! దీనికి బదులు అల్లాహ్ తఆలా నీకు స్వర్గములో భవనము ప్రసాదించుట నీకిష్టము లేదా? ఓ రసూలుల్లాహ్! ఇది నాకు సమ్మతమేనని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ వేడుకొనిరి. ఆ భవనము నీ కొరకేనని వారనిరి.

హజ్రత్ కాబ్ బిన్ జైద్ అను మరో అనుచరుని గురించి ఇప్పుడు ప్రస్తావింతును. వారి నామము కాబ్ బిన్ జైద్ బిన్ ఖైస్ బిన్ మాలిక్. బనూ నజ్జార్ జాతికి చెందినవారు. హజ్రత్ కాబ్ రజియల్లాహు అన్‌హు బదర్ యుద్ధములో హాజరైరి. ఖందక్ యుద్ధములో అమరులైరి. వారికి ఉమయ్యా బిన్ రబీఆ బిన్ సఖర్ బాణము తగిలెను. బీరె మవూన అనుచరులలో వీరు కూడ గలరు. అక్కడ వారి స్నేహితులందరు అమరులైరి. వీరొక్కరు మాత్రమే ప్రాణాలతో బయట పడిరి.

మూడవ ప్రస్థావన హజ్రత్ సాలిహ్ షుక్రాన్ గారిది. వారి పేరు సాలిహ్. వారి బిరుదు షుక్రాన్. ఈ బిరుదుతోనే వారు సుప్రసిద్ధులు. హజ్రత్ సాలిహ్ షుక్రాన్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ హబ్షీ బానిసగా వుండిరి. తమ సేవకు వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడిరి. ధర చెల్లించి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ నుండి కొనుగోలు చేసిరి. కొన్ని కథనముల ప్రకారము హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఉచితముగానే వారిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించిరి.

బహుశా వీరు తప్పుడు మార్గములో నడుస్తున్నారని కొందరు వ్యక్తులు భావించి, తుదకు వారిని దాంబికులని కూడ అనిరి. కాని అనంతరం అల్లాహ్ తఆలా ఆదేశముతో అల్లాహ్ తఆలా వారి ద్వారనే దాంబికుల కేంద్రమును ధ్వంసం చేసిరి. అల్లాహ్ తఆలా ఈ అనుచరచుల స్థాయి అంతస్థులను పెంచుచు పోవుగాక! అల్లాహ్ తఆలా ఆదేశములేమిటి? ఎంత వరకు మనము వాటిని పూర్తి చేస్తున్నామో మనము మన ఆత్మ పరిశీలన చేసుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాకా!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 11 మే 2018 ( 11 హిజ్రత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

నేడు అనుచరులైన కొందరి గురించి నేను ప్రస్తావింతును. మొదట హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ గురించి ప్రస్తావించెదను. అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె ఉమయ్యా వారి తల్లి బంధుత్వములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్తమ్మ అయ్యేవారు. ఈ విధముగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మేనరికం కలిగివుండిరి. అర్ఖమ్ గారి గృహమునకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పోకముందే వారు ఇస్లాం స్వీకరించిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 89 అబ్దుల్లా బిన్ హజష్ )

అర్ఖమ్ గృహము కేంద్రము అనగా ఒక నూతన ముస్లిం సోదరుడైన అర్ఖమ్ యొక్క గృహము. ఇది మక్కా నుండి కొంత దూరంలో ఉండేది. అక్కడ ముసల్మానులు ఏకమై ఇస్లాం ధర్మమును గూర్చి ప్రార్థనల గూర్చి తెలుసుకునేవారు. అందువలనే ఆ గృహానికి దారుస్సలాము అని ప్రాముఖ్యత లభించింది. ఈ గృహము మక్కాలో మూడు సంవత్సరాల పాటు కేంద్రముగా ఉండెను. అక్కడే చాటుగా ప్రార్థనలు చేసేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలను నిర్వహించేవారు. ఆతరువాత హజ్రత్ ఉమర్ ఇస్లాం స్వీకరించిన తరువాత వారు స్వేచ్ఛగా బహిర్గతముగా ప్రచారం చేసేవారు. హజ్రత్ ఉమర్ (రజి) ఆ గృహములో ఇస్లాంను స్వీకరించిన వారిలో చివరి వారని ఉల్లేఖనాలు చెబుతున్నాయి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 89 అబ్దుల్లా బిన్ హజష్ )

ఇది కేంద్రముగా నిర్ణయించక ముందే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ ఇస్లాంను స్వీకరించెను. అయినా కూడ ఖురైష్ అన్యారాధకుల హింసలతో వారి కుటుంబము కూడ సురక్షితముగా లేకుండెనని కొన్ని ఉల్లేఖనాలు తెల్పుచున్నాయి. వారు తమ ఇద్దరు సోదరులైన హజ్రత్ అబూ అహ్మద్, ఉబైదుల్లాహ్, తమ సోదరీమణులు హజ్రత్ జైనబ్ బిన్తె జహష్, హజ్రత్ ఉమ్మె హబీబహ్, హమ్న బిన్తె జహష్‌తో కలిసి రెండు సార్లు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. వారి సోదరుడు ఉబైదుల్లాహ్ ఎబిసీనియాకు చేరుకొని క్రైస్తవ ధర్మమును స్వీకరించెను. ఆ తరువాత క్రైస్తవుడిగానే మృతి చెందెను. కాని వారి భార్య హజ్రత్ ఉమ్మే హబీబా బినత్ అబూసుఫ్యాన్ మక్కాలో ఉండానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వివాహం చేసుకొనిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 89 అబ్దుల్లా బిన్ హజష్ )

మదీనాకు వలస పోయే ముందు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ మక్కా వచ్చిరి. ఇక్కడి నుండి తమ జాతి బనూ ఘనమ్‌లో దూదాన్ వ్యక్తులందరు ఇస్లాంలో ప్రవేశించిరి. వీరు వారందరిని తీసుకొని మదీనా వచ్చిరి. వారు తమ బంధువులతో ఎలా మక్కా ఖాళీ చేయించినారనగా వీధి వీధి ఖాళీ అయి, నిర్మానుష్యంగా మారెను. అనేక గృహములకు తాళం వేయబడెను.

నేడు కూడ ఇటువంటి పరిస్థితులే పాకిస్తాన్‌లో కొందరు

అహ్మదీయులతో జరుగుచున్నవి. కొన్ని గ్రామములు ఖాళీ అయినవి.

ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. బనూ జహష్ బిన్ రియాబ్ మక్కా నుండి ప్రస్థానము చేసినప్పుడు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ వారి గృహమును అమర్ బిన్ అల్ఖమ ద్వారా విక్రయించిరి. ఈ వార్త మదీనాలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌నకు చేరగా వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలిపిరి. బదులుగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబ్దుల్లాహ్! దీనికి బదులు అల్లాహ్ తఆలా నీకు స్వర్గములో భవనము ప్రసాదించుట నీకిష్టము లేదా? ఓ రసూలుల్లాహ్! ఇది నాకు సమ్మతమేనని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ వేడుకొనిరి. ఆ భవనము నీ కొరకేనని వారనిరి. (సీరతు ఇబ్నే హిష్షామ్ పుట 352) అనగా మక్కాలో వదిలి వేసిన నీ గృహాలకు బదులుగా అల్లాహ్ తాలా నీకు స్వర్గములో గృహాలను ప్రాదించునని అర్థం.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యుద్ధములో వాదియె నఖ్ల వైపు పంపిరి. దాని ప్రస్తావన చరిత్ర పుటల్లో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రోజు ఇషా నమాజ్ ముగిసిన తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌తో నీవు ఉదయం ఆయుధములు ధరించి రాగలవు. నిన్ను ఒక చోట పంపవలసి వుందని అనిరి. ఫజర్ నమాజ్ ముగిసిన తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ తమ బాణములు, బర్ఛీ, ఢాలుతో సహా తమ గృహ ద్వారము వద్ద నిలబడి వేచి వున్నట్లు వారు సల్లల్లాహు అలైహి వసల్లం చూచిరి. ఉబై బిన్ కాబ్‌ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిపించిరి. ఒక ఉత్తరము వ్రాయాలని వారితో అనిరి. ఈ ఉత్తరము వ్రాసిన తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను పిలిచి ఆ ఉత్తరము వారికి అందించుచు నేను నిన్ను ఈ బృందమునకు నాయకునిగా నియమించున్నానని అనిరి. చరిత్రలో ఈ విధముగా గలదు. అంతకు ముందు వారు ఆ సైన్యానికి నాయకులుగా హజ్రత్ ఉబైయిదా బిన్ హారిస్‌ను నియమించిరి. వారు ప్రయాణానికి బయలుదేరుతుండగా వారి కుమారులు వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద రోదించసాగిరి. అందువలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను నాయకుడిగా నియమించి సాగనంపిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను పంపేటప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అమీరుల్ ముమినీన్ అనే బిరుదు ప్రసాదించిరి. అమీరుల్ ముమినీన్ అను బిరుదు మొట్టమొదటి సారి పొందిన అదృష్టవంతుడైన వ్యక్తి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌అని సీరతుల్ హల్బియాలో వ్రాయబడింది.

(సీరతుల్ హల్బియా సంపుటి3, ఉట 217)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు **యస్‌అలూనక అనిష్షహరిల్ హరామి ఖితాలిన్ ఫిహీ** (బఖ్రాహ్: 218) సూక్తిని వివరిస్తూ ఇట్లనిరి.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ప్రస్థానము చేసి వచ్చినా కూడ మక్కా వారి కోపాతాపాలలో ఏ మాత్రం తగ్గింపు రాలేదు. మీరు మావారికి అక్కడ ఆభయం ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు మీముందు ఉన్నది ఒకే ఒక మార్గం వారందరిని హతమార్చుము. లేదా వారిని మధీనా నుండి వెళ్ళగొట్టుము. అలాకానిచో మేము ప్రామాణం చేస్తున్నాము. మధీనాపై మేము దాడిచేసి మిమ్ములను హతమార్చేదము, మరియు మీ మహిళలను అపహరించెదమని వారు మధీనా వారిని హెచ్చరించడం ప్రారంభించారు. కేవలం వారు హెచ్చరించడమే కాకుండా మదీనాపైదాడిచేయుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవడం ప్రారంభించారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా రాత్రుల్లు మేలుకువతోనే గడిపేవారు. చీకటి వేళలో శత్రువులు ఎక్కడ దాడులు చేస్తారో అనే భయంతో అనుచరులు కూడ రాత్రివేళలో ఆయుధాలను ప్రక్కన పెట్టుకొని నిద్రపోయేవారు. అట్టి పరిస్థితులలో భద్రత కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చుట్టు ప్రక్కల ఉన్న తెగలతో సంప్రదింపులు జరుపుచుండిరి. ఒకవేళ ఏదైనా అవాంచనీయ ఘటణ ఎదురైనచో వారు ముసల్మానులకు సహకరించునట్లుగా ఒప్పందాలు కుదుర్చసాగిరి. అంతకు మించి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 2వ సంవత్సరంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌ను పన్నెండు మందినిచ్చి నఖ్ల వైపు పంపుచు ఒక ఉత్తరమిచ్చి దానిని రెండు రోజుల తరువాత తెరవమని సూచించిరి. ఈ విషయం తెలుసుకున్న ఖురైషులు ఎక్కువ ఆవేశంతో దాడికి సన్నాహాలు వేగవంతం చేసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ రెండు రోజుల తరువాత దానిని తెరువగా అందులో ఇట్లు వ్రాసి వుండెను. మీరు నఖ్లలో బస చేయుచు ఖురైషీయుల కదలికల గురించి మాకు సమాచారం పంపుచుండుము. దైవికముగా అప్పుడే ఖురైషీయుల ఒక చిన్న బృందము సీరియా నుండి వ్యాపార సామాగ్రిని తీసుకొని అదే దారి నుండి తిరిగి వచ్చుచుండెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ స్వంతంగా నిర్ణయం తీసుకొని వారిపై దాడి చేసిరి. ఫలితముగా అవిశ్వాసులలోని ఒక వ్యక్తి అమర్ బిన్ అల్‌హజ్రమి మృతి చెందెను. ఇద్దరు బంధించబడిరి. ప్రత్యర్థి సామాగ్రిని కూడ ముస్లిములు వశపరచుకొనిరి. మదీనాకు తిరిగి వచ్చిన తరువాత వారు ఈ సంఘటన గురించి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలుపగా వారు తీవ్ర అసంతృప్తికి గురై నేను నీకు యుద్ధము చేయు అనుమతి వ్వలేదని అని, ప్రత్యర్థురుల సామాగ్రిని తీసుకొనుటకు నిరాకరించిరి.

ఇబ్నే జరీర్ హజ్రత్ ఇబ్నే అబ్బాస్ ఉల్లేఖనంను ఈ విధముగా వ్రాసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ మరియు వారి మిత్రులతో ఈ తప్పిదము జరిగింది. రజబ్ మాసం ప్రారంభమైనస్పటికి వారు ఇంకా రజబ్ మాసం ప్రారంభం కాలేదని భ్రమ పడిరి. ఆ రోజును వారు జమాదిస్సాని యొక్క 30వ రోజుగా భావించసాగిరి. రజబ్ మాసం ఇంకా ప్రారంభం కాలేదు. మొత్తానికి ఉమ్రూ బిన్ హజ్రామి ముసల్మానుల చేతిలో హతమవడం వలన ముసల్మానులకు ఈ పవిత్ర మాసపు ప్రత్యేకతలు కూడ గుర్తుకు రావడంలేదని ఆవేశించసాగిరి. ఈ మాసాలలో అన్ని రకాల యుద్దాలు నిలిపివేయబడుతాయి." హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి: 'అల్లాహ్ తాలా పై సూక్తి వారి ఈ ఆరోపణలకే సమాధానం ఇస్తూ ఇలా తెలుపుచున్నాడు. ఆ మాసాలలో యుద్దాలు చేయడం నిశ్చయముగా అయిష్టమైన చర్య మరియు దేవుని దృష్టిలో పాపమనబడును. కాని అన్నింటిని మించి అయిష్టమైన మరో విషయం ఏమిటనగా దారుల నుండి ప్రజలను అడ్డుకోవడం. దేవుని దైవత్వాన్ని తిరస్కరించడం. మస్జిద్ హరామ్ యొక్క పవిత్రతను అపవిత్రం చేయడం. ఆ నగర వాసులను కేవలం వారుదేవుడు ఒక్కడే అని విశ్వసించినందుకు ఎలాంటి అపరాదము చేయకున్నను వారి గృహాలనుండి వారిని వెళ్ళగొట్టడం. మీకు ఒక విషయం మాత్రమే గుర్తుకు ఉన్నది. కాని మీరు ఎంత పెద్ద తప్పు చేస్తున్నారో ఈ విషయంను మీరు గ్రహించడం లేదు. దేవున్ని , అతని ప్రవక్తను తిరస్కరించి మస్జిద్ హరామ్ యొక్క పవిత్రతను అపవిత్రము చేస్తూ, ఆ నగర వాసులను వారి గాహాల నుండి వెడలగొట్టుచు మీరు ఎన్ని అయిష్టమైన పనులు చేసినారో ఆలోచించండి. మీరే స్వయముగా అలాంటి చెడు దారులను ఎంచుకున్నచో మళ్ళీ ఏ ముఖముతో మీరు ముసల్మానులను నిందిస్తున్నారు. వారితో పొరపాటున ఒక తప్పిదము జరిగింది. కాని మీరు మాత్రం తెలిసి తెలిసి చాలా తప్పులు చేస్తున్నారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 474-475)

బుఖారిలోని ఒక హదీసును వివరించుచు హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ ఇట్లు వ్రాసిరి. ఈ బృందము ఏ ఉద్దేశముతో పంపబడెనో అందులో వారికి సంపూర్ణ సఫలము లభించెను. బంధీల ద్వారా మక్కా ఖురైషీయుల ప్రణాళికలు, వారి కదలికల గురించి నమ్మకమైన వివరాలు సేకరించిరి. హజ్రమీలో చోటుచేసుకున్న సంఘటణ అనుకోకుండా జరిగినది, ఈ విషయాన్ని చర్చించూ కొందరు రచయితలు ముహాజిర్లు కేవలం సంపదను ఆక్రమించుకోవడం కోసమే ఇలా చేసారని అభిప్రాయాన్ని వ్యక్త పర్చడం సరికాదని ఖండించారు. ఈ బృందం యొక్క ముఖ్యోద్దేశము కేవలం హజ్రమీ ప్రాంతము నుండి అబుసూఫ్యాన్ బిన్ హరబ్ యొక్క నాయకత్వంలో వెళ్ళుచున్న వర్తక ముఠా యొక్క అసలు ఉద్దేశం మరియు మక్కా ఖురైషీయుల యుద్ధ సన్నాహాల గురించి వివరాలు తెలుసుకొనుటకు పంపబడిరి. ఈ క్రమంలోనే వారు తమకు దక్కిన అవకాశమును వదులుకొనుటకు సిద్దముగా లేకుండిరి. అంతేగాని పంపబడగా వారు బృందమును దోచుకొని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తిరిగి వచ్చుటతోనే సరిపెట్టుకున్నారని భావించుట

సత్యదూరము.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ చాలా గొప్ప అనుచరులు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త కుమారుడు. అల్లాహ్, అతని ప్రవక్త ప్రేమ వారిని ప్రపంచము, దానిలోని వస్తువుల నుండి దూరము చేసెనని చరిత్రలో వ్రాసివున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మక్కా వారు యుద్ధానికి ఏర్పాట్లు చేస్తున్నారన ఇసమాచారం తెలియగానే వారు (స) కూడ యుద్ధానికి తగిన సన్నాహాలు ప్రారంభించిరి. ఆ తయారిలో పూర్తి గోప్యతను వారు (స) పాటించిరి.

(సహి బుఖారి )

యుద్ధాలలో ఇలాంటి వాఖ్యలు చోటు చేసుకుంటాయి. అనగా యుద్ధాలలో ఇలాంటి చిన్న చిన్న తప్పిదాలు జరుగుతుంటాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్‌పై మరియు వారి అనుచరులపై కొంత అసంతృప్తిని వ్యక్తపర్చిరి. ఆ సంతృప్తికి గల కారణం వారి చెర్యల వలన ఏదో ఒక ఉపద్రవం ఉద్భవించవచ్చునని తలిచినందునే. కాని కొన్ని సందర్భములలో కొన్ని తప్పిదాలు దైవికముగా జరుగుతుంటాయి. కొన్ని సందర్భాలలో చిన్న చిన్న తప్పిదాలు పెద్ద పెద్ద విజయాలకు దారి తీస్తుంటాయి. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ బృందంను పంపకున్నచో, వారితో ఆ తప్పిదము జరుగకున్నచో, అబుసుఫ్యాన్ నాయకత్వంలో మక్కాకు వెళ్ళుచున్న వర్తక బృందాన్ని అడ్డుకొనకపోయినచో ఖురైష్‌లు ఆ వాణిజ్య సంపదతో చాలా పెద్ద ఎత్తున యుద్ధానికి సన్నహాలు చేసి ముసల్మానులపై అతి పెద్ద దండయాత్ర చేసేవారు. వారి ఎదుర్కొవడం తక్కువ సంఖ్యగల నిస్సహాయ అనుచరులకు సాధ్యమయ్యేది కాదు. కాని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ తప్పిదము వలన మక్కా వాసులు ఉక్రోశంతో కేవలం 1000 మంది సైన్యంతో బదర్ మైదానంనకు చేరుకొనిరి. అది కూడ కేవలం వారు తమ వర్తక బృందాన్ని కాపాడుకోవడం కోసమే. అలా కాపాడుకొననిచో వారి బృందం అక్కడే మట్టు పెట్టబడుతుందని వారికి తెలుసు. మరోవైపు 1000 మంది ఆయుధాలు గల సైన్యంతో పోరాడాలని అనుచరులను ఏకము చేసినచో వారు తప్పకుండా వెనుకముందు ఆడేవారు. కావున ఈ గోప్యత ఎంతో పెద్ద విజయాన్ని చేకూర్చినది. ఇలాంటి వివేకవంతమైన యుద్ధ నేర్పును నేటి కాలంలో కంప్లాగ్ అని పిలుచుకొందురు.

(సేకరణ: సహి బుఖారి. అనువాదం: హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా. సంపుటి 8, పుట 17)

చరిత్రలో ఈ విధముగా వ్రాయబడింది. " అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల గల ప్రేమ వారిని ప్రపంచ కోరికల నుండి పూర్తిగా దూరం చేసింది. ఒకవేళ వారిలో ఏదైన ఆకాంక్ష ఉన్నచో అది కేవలం దైవ మార్గంలో తమ ప్రాణాలు ఏవిధముగా అర్పించాలి అనే ఆకాంక్ష మాత్రమే గలదు. చివరికి వారి ఈ ఆకాంక్ష కూడ నెరవేరింది. అల్ ముజద్దఉ ఫిల్లాహి (దేవుని మార్గంలో చెవులు కోచబడినవి) అను నామము వారికి ప్రత్యేకమైన గౌరవంను కల్పించింది."

(అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 90)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్‌ను గూర్చి మరల ఇలా వివరణ గలదు. వారు అమరులు కాక ముందటి వారి ఒక ప్రార్థన పూర్తి అయిన సంఘటన ఇట్లు గలదు. ఇస్‌హాఖ్ బిన్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ తమ తండ్రితో ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ నా తండ్రితో ఉహద్ రోజున ఇట్లనిరి. రండి అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తాము. ఇద్దరు ప్రక్కకు తప్పుకొని ఇట్లు ప్రార్థన చేసిరి. హజ్రత్ సాద్ ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నేను శత్రువులతో పోరాడుచున్నప్పుడు దాడిలో బలమైన, అధిక గాంభీర్యము గల వ్యక్తితో నేను తారసపడవలెను. అతనితో యుద్ధము చేయుచు నేను అతన్ని హతమార్చి, అతని ఆయుధములను స్వాధీనం చేసుకోవలెను. దీనిని విని అబ్దుల్లాహ్ బిన్ జహష్ అమీన్ అనిరి. అనంతరం అబ్దుల్లాహ్ బిన్ హజష్ ఇట్లు ప్రార్థన చేసిరి. ఓ అల్లాహ్! రేపు నేను ఎటువంటి వ్యక్తితో తారసపడవలెననగా దాడి చేయుటలో అతడు బలమైనవాడై, అతని గాంభీర్యము అధికముగా వుండవలెను. అతనితో నేను నీ కొరకు యుద్ధము చేయవలెను. అతడు నాతో యుద్ధము చేయవలెను. అతడు జయించి నన్ను హతమార్చవలెను. నన్ను పట్టుకొని నా ముక్కు, చెవులు కోసివేయవలెను. నేను నీ ఆస్థానములో హాజరైనప్పుడు ఎవరి మార్గములో నీ ముక్కు, చెవులు కోసివేయబడినవని నీవు నన్ను అడగవలెను. నీ, నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గములోనని నేను సమాధానమివ్వవలెను. అవును నీవు చెప్పినది నిజమేనని నీవు నాకు సమాధానమిత్తువుగాక! హజ్రత్ సాద్ ఇట్లనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ ప్రార్థన నా ప్రార్థన కంటే ఉత్తమమై వుండెను. అందుకు వారి ముక్కు, చెవులు ఒక దారముతో యాలాడుచున్నట్లు నేను చివరి రోజు చూచితిని. అనగా అవి కోయబడి దారముతో కట్టి వేయబడెను.

(అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 90)

ఇంతటి దుర్మార్గ పనులు అవిశ్వాసులు చేసేవారు. నేడు కూడ కొందరు దుష్టులు ఇస్లాం నామముపై ఇలాంటి చర్యలు చేపట్టుచున్నారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముత్తలిబ్ బిన్ హంతబ్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధమునకు వెళ్లుచు మార్గమధ్యలో షేఖైయిన్ అనే ఒక చోట రాత్రి పూట విడిది చేసిరి. హజ్రత్ ఉమ్మె సల్మ ఏంచిన మాంసము తీసుకొచ్చిరి. దానిలో నుండి కొంత వారు భుజించిరి. అనంతరం నబీజ్ తీసుకొని రాగా దానిని త్రాగిరి. ఒక వ్యక్తి ఆ నబీజ్ పాత్రను తీసుకొని అందులోని కొంత త్రాగెను. అనంతరం ఆ పాత్రను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ తీసుకొని, దానిని ముగించిరి. అందుకు ఒక వ్యక్తి కొంత నాకు కూడ ఇవ్వమని అబ్దుల్లాహ్‌బిన్ హజష్‌ను అడిగెను. ఆ తరువాత రేపు ఉదయం నీవు ఎక్కడికి వెళుతావోవో నీకు తెలుసా అని ఒక వ్యక్తి అడిగెను. అవును నాకు తెలుసని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ అనిరి. నేను దాహముతో కాక పుష్కలంగా త్రాగిన పరిస్థితిలో అల్లాహ్ తఆలాతో కలవాలని నేను ఎక్కువ ఇష్టపడుచున్నాను.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 90)

అల్లాహ్ తఆలాతో ప్రేమానురాగ విచిత్ర పద్ధతులు అనుచరులు కలిగి వుండిరి. అందుకు చేసిన సన్నాహాలు కూడ చాలా విచిత్రముగా వుండెను.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ మరియు హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ ఒకే సమాధిలో పెట్టబడిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌నకు హజ్రత్ హంజ చిన్నాన అయ్యేవారు. అమరులైనప్పుడు 40 సం॥ల వయసు దాటి వుండిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆస్థికి సంరక్షకులైరి. కనుక వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌లో ఆస్తి కొనుగోలు చేసి వారి కుమారునికిచ్చిరి.

(అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 90)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ మంచి అభిప్రాయములు ఇచ్చే విశిష్టత కూడ కలిగివుండిరి. బదర్ యుద్ధంను గూర్చి సలహా అడిగిన వారిలో వీరు కూడ ఉండిరి.

(అల్ ఇస్తియాబ్ ఫిల్ మఅరుకతుల్ అస్‌హాబ్ సంపుటి 3, పుట 16)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఒహద్ యుద్ధం నుండి తిరిగి వచ్చునప్పుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ సోదరి సంఘటనను చరిత్రలో పొందుపర్చిన ఆ ఘటణను వారు తమ పదాలలో ఇలా తెల్పిరి: " ఒహద్ యుద్ధంలో ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా ధైర్యసాహసాలను, ఉన్నత లక్షణాలను ప్రదర్శించిరో మనకు తెలుస్తుంది. ఏ విధముగా ప్రజలపై సానుభూతిని చూపిరి. ఏ విధముగా వారికి మనశ్శాంతిని చేకూర్చిరి. ఆ యుద్ధ పరిస్థితిని గమణించినచో వారు ఎంతటి ఉన్నత స్థాయి విలువలను కల్గి ఉన్నారనే విషయం కూడ అర్థం అవుతుంది. ఆ యుద్ధంలో అనుచరుల అపారమైన త్యాగస్ఫూర్తి కూడ కనిపిస్తుంది. నేను వారు (స) యుద్ధం ముగిసిన తరువాత మదీనాకు తిరిగి వచ్చు సమయంలో జరిగిన సంఘటణను మీ ముందు ప్రస్తావిస్తున్నాను. మదీనా మహిళలు హుజూర్ (స) అమరత్వపు సమాచారంను విని ఆందోళన చెందసాగిరి. కాని తరువాత హుజూర్ (స) వస్తున్న విషయమును తెలుసుకొని వారిని అహ్వానించుటకు మదీనా నుండి చాలా దూరం వరకు బయటికి వచ్చి వేచి చూడసాగిరి. అందులో వారి మరదలు ఒకరు హిమ్నా బిన్త్ హజష్ కూడ గలరు. వారి అతి సమీప బంధువులు ముగ్గురు ఆ యుద్ధములో మృతి వీరమరణం పొందిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను చూసి మీ బంధువుల గురించి బాధ పడుమని తెలిపిరి. ఇది అరబి బాషలో ఒక జాతీయ పదం. అనగా నీ బంధువులు మరణించారని నీకు తెలుపుచున్నాను అని దీని అర్థం. అందుకు ఆ మహిళ ఓ రసూలుల్లాహ్ ఏ మృతుని గూర్చి నేను బాధ చెందాలి? అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ మామ హ్రజత్ హంజ వీరమరణం పొందెను అని తెల్పిరి. అందుకు ఆ మహిళ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించింది. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచును గాకా ! వారు ఎంతటి అదృష్టమైన మరణంను పొందినారు అని కీర్తించినది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల నీ బంధువు మృతిపై బాధపడుము అని తెల్పిరి. అందుకు హిమ్నా ఓ రసూలుల్లాహ్ ఎవరి మృతిపై నేను బాధ పడాలి అని ప్రశ్నించినది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ సోదరుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ వీర మరణంను పొందినారు అని సమాధానం ఇచ్చిరి. అందుకు హిమ్నా మరల ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించిరి. ఆ తరువాత అల్ హంద్ లిల్లాహ్ ఎంతటి అదృష్టకరమైన మరణంను వారు పొందినారని అభిప్రాయపడిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హిమ్నా నీవు బాధపడుము అని తెల్పిరి. అందుకు హిమ్నా ఓ రసూలుల్లాహ్ నేను ఏ విషయంలో బాధపడాలి అని ప్రశ్నించెను అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ భర్త కూడ మృతి చెందినాడు అని సమాచారం అందించిరి. ఆ విషయం విన్నవెంటనే ఆ మహిళకు కన్నీరు వచ్చెను. ఎంతటి బాధకరము అని విచారమును వ్యక్తపర్చెను. ఆ స్థితిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మహిళకు తన భర్త పట్ల ఎంతటి ప్రేమాభిమానాలు గలవో చూడండి అని అనిరి. నేను హిమ్నాకు తన మామ మరణంను గూర్చి తెల్పినప్పుడు కేవలం ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించెను. మరల నేను హిమ్నాకు నీ సోదరుడు మృతి చెందినాడని తెలుపగా ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించినది. కాని నేను నీ భర్త మృతి చెందినాడని తెలుపగా ఆమే ఎంత విచారం అని ఒక్కసారిగా తన బాధను తెల్పినది. పైగా కళ్లలో కన్నీరు కారుచుండెను. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఇలాంటి పరిస్థితులలో మహిళలు తన సామీప్యులను తమ రక్త సంబంధీకులను మర్చిపోవుదురు. కేవలం వారిని ప్రేమించే వారి భర్తలే వారికి గుర్తుకు వచ్చెదరు. ఆ తరువాత వారు (స) హిమ్నాతో నీవు నీ భర్త మృతి పట్ల ఎందుకు ఎంత విచారమని బాధను వ్యక్తపర్చావు అని అడిగిరి. అందుకు హిమ్నానే ఇలా సమాధానం ఇచ్చినది. ఓ రసూలుల్లాహ్ ! నాకు అతని కుమారులు గుర్తుకు వచ్చారు . వారిని ఎవరు పోషించెదరు. "

(ఇక్కడ భర్త ప్రేమ తన స్థానములో గలదు. ప్రేమించే భర్తను ప్రతి భార్య ఇష్టపడుతుంది. గుర్తు చేసుకుంటుంది. కాని వారి పిల్లల గురించి బెంగ పెట్టుకుంటుంది. ఆ బాధను వారు బహిర్గతము చేసిరి. ఇందులో ఈ నాటి పురుషులకు, మహిళలకు గుణపాఠం గలదు. ప్రేమించే భర్తలుగా మారండి, పిల్లలను గూర్చి ఆలోచించే తల్లులుగా మారండి. ప్రేమించే భర్తలుగా మారుటకు భార్య మరియు పిల్లలు హక్కులను నెరవేర్చాలి. ఈ విషయంలోనే అనగా హక్కులు చెల్లించడం లేదని నేడు చాలా వరకు పిర్యాదులు చేసుకోవడం జరుగుతుంది. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతటి సుభాషితమును ప్రస్తావించిరో ఆలోచించండి)

మరల హిమ్నా తో హుజూర్ (స) ఇట్లనిరి. నీ భర్త కన్న ఎక్కువ బాధ్యతతో ఆ పిల్లలను చూసుకునే వ్యక్తిని అందించాలని నేను నీ కోసం దుఆ చేయుదును. కావున ఆ దుఆ ఫలితముగానే హ్రజత్ హిమ్నా రజియల్లాహ్ అనుహా వివాహం హ్రజత్ తల్హాతో జరిగినది. వారి ఇరువురికి ముహమ్మద్ బిన్ తల్హా జన్మించెను. కాని చరిత్రలో ఈ విధముగా గలదు. హ్రజత్ తల్హాహ్ (రజి) తన స్వంత కుమారుడు ముహమ్మద్ కన్న ఎక్కువగా హ్రజత్ హమ్నా కుమారులను ప్రేమించేవాడు. ఇతరుల పిల్లలను అంత ప్రేమానురాగాలతో పోషించుటలో తల్హాను మించిన వారు మరొకరు లేరని ప్రజలు చెప్పుకునేవారు. ఇది కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ యొక్క ప్రతిఫలమే.

(సేకరణ: మసాయిబ్‌కే పీచే బర్కతోంకే ఖజానే మఖ్ఫి హోతే హైc. అన్వారుల్ ఉలూమ్ సంపుటి 19, పుట 15-16)

హ్రజత్ కాబ్ బిన్ జైద్ అను మరో అనుచరుని గురించి ఇప్పుడు ప్రస్తావింతును. వారి నామము కాబ్ బిన్ జైద్ బిన్ ఖైస్ బిన్ మాలిక్. బనూ నజ్జార్ జాతికి చెందినవారు. హ్రజత్ కాబ్ రజియల్లాహు అన్హు బదర్ యుద్ధములో హాజరైరి. ఖందక్ యుద్ధములో అమరులైరి. వారికి ఉమయ్య బిన్ రబీఆ బిన్ సఖర్ బాణము తగిలెను. బీరె మవూన అనుచరులలో వీరు కూడ గలరు. అక్కడ వారి స్నేహితులందరు అమరులైరి. వీరొక్కరు మాత్రమే ప్రాణాలతో బయట పడిరి.

(అల్ ఇస్తియాబ్ సంపుటి 3,పుట 376)

బీరే మవూన ప్రాంతం అనగా ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బృందమును ఒక తెగ వారి అర్జిపై పంపిరి. ఆ బృంద అనుచరులలో అందరు పవిత్ర ఖుర్ఆన్ కంఠస్తులే. ఆ తెగ వారు మోసం చేసి వారందరిని హతమార్చిరి. కేవలం హ్రజత్ కఅబ్ ఒక్కరే సజీవముగా ఉండిరి. బీరే మవూన్ ఘటణలో వారు కూడ సజీవముగా ఉండడానికి గల కారణం వారు ఒక పర్వతముపై ఆశ్రయం పొందిరి. కాఫిరుల్


## హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హ్రజత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆcహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

వారిపై కూడ దాడిచేసి వారిని కూడ చాలా గాయపర్చినట్లు ఇతర ఉల్లేఖనాలు గలవు. అవిశ్వాసులు వారిని మృతుడిగా భావించి వదలివేసిరి. కాని ఆ సమయంలో వారు ప్రాణాలతో ఉండిరి. ఆ తరువాత కొన్ని రోజుల తరువాత వారు ఓపిమముగా మదీనకు చేరుకొనిరి. ఆ తరువాత చాలా కాలం తరువాత వారు స్వస్థత పొందిరి. చివరికి ఆరోగ్యులైరి.

(సేకరణ: సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత: హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం. ఏ పుట 518-519)

మూడవ ప్రస్తావన హ్జ్రత్ సాలిహ్ షుక్రాన్ గారిది. వారి పేరు సాలిహ్. వారి బిరుదు షుక్రాన్. ఈ బిరుదుతోనే వారు సుప్రసిద్ధులు. హ్జ్రత్ సాలిహ్ షుక్రాన్ హ్జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ హబ్షీ బానిసగా వుండిరి. తమ సేవకు వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడిరి. ధర చెల్లించి హ్జ్రత్ అబ్దుర్రహ్మాన్ నుండి కొనుగోలు చేసిరి. కొన్ని కథనముల ప్రకారము హ్జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఉచితముగానే వారిని ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 392)

హ్జ్రత్ సాలిహ్ షుక్రాన్‌బదర్ యుద్ధంలో పాల్గొనిరి. ఎందుకనగా ఆ సమయంలో వారు బానిసలుగా ఉండిరి. స్వతంత్రులుగా లేకుండిరి. అందుకోసమే బదర్ యుద్ధం తరువాత వచ్చి సంపదలో వీరికి ఎలాంటి భాగమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వేరుగా పంచి ఇవ్వలేదు. ఆ తరువాత వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధఖైదీల పర్యవేక్షకునిగా నియమించిరి. అందుకు ప్రతిఫలముగా కొంత ధనమును అందించే వారు. చివరికి వారికి యుద్ధ సంపద నుండి చాలా వరకు భాగం లభించింది. (సీరత్ ఇబ్నే కసీర్, బాబ్ జికర్ ఉబైద్...... పుట 750) యుద్ధ సంపద నుండి భాగం లభించకున్నను ఖైదీల పర్యవేక్షకునిగా ఉన్నందుకు ఆ సంపద నుండి వారికి చాలా భాగం లభించింది. " బదర్ యుద్ధము తరువాత నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వతంత్రత ప్రసాదించిరి. "

(అసదుల్ ఘాబా సంపుటి2, పుట 392)

హ్జ్రత్ జాఫర్ బిన్ ముహమ్మద్ సాదిఖ్ ఇట్లనిరి. హ్జ్రత్ షుక్రాన్ అస్‌హాబె సుఫ్ఫకు చెందినవారు. వారు ఎల్లప్పుడు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలోనే కూర్చొని ఉండేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్నానము చేయించు, సమాధి చేయు కార్యక్రమములో పాల్గొను అదృష్టము హ్జ్రత్ షుక్రాన్‌ను లభించెను.

(అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 284)

హ్జ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారి చొక్కాలోనే స్నానము చేయించబడెను. వారి సమాధిలో హ్జ్రత్ అలి, హ్జ్రత్ ఫజల్ బిన్ అబ్బాస్, హ్జ్రత్ ఖషమ్ బిన్ అబ్బాస్ హ్జ్రత్ షుక్రాన్, హ్జ్రత్ ఓస్ బిన్ ఖౌలీ దిగిరి.

(అస్సునసుల్ కుబ్రా లిల్ బహఖి సంపుటి 4, పుట 84 హదీస్ 7143)

హ్జ్రత్ షుక్రాన్ ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా నేను సమాధిలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రింద వారి మఖ్మలీ చద్దరు పరిచితిని.

(సునసుత్తిర్మిజి, కితబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫి సౌబిల్ వాహిద్ హదీస్ 1074)

సహి ముస్లిం యొక్క ఉల్లేఖనం ప్రకారం ఎరుపు రంగు గల మఖ్మల్ దుప్పటి అది. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ చద్దరును కప్పుకునే వారు, దానినే పరచుకునే వారు అందుకే మరో వ్యక్తి ఆ చద్దరును కంపుకొనుటను నేను ఇష్టపడలేదని హ్జ్రత్ షుక్రాన్ తెల్పిరి.

(అల్ మిన్‌హాజు బషరా సహి ముస్లిం సేకరణ ఇమాం నూది. పుట 749, కితాబుల్ జనాయిజ్, బాబ్ జఅల అల్ ఖతీఫతు ఫిల్ ఖబ్రి హదీస్ 967)

మరీసీ యుద్ధము సమయమున ఖైదీలు, మరీసీ నివాసుల గుడారముల నుండి లభించిన ధనము, సామాగ్రి, ఆయుధములు మొ॥ వాటిపై నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ షుక్రాన్‌ను పర్యవేక్షకునిగా నియమించిరి. ఎంతో నమ్మకస్తులుగా వుండి పర్యవేక్షించేవారు. వారి గురించి ఇంకా ఇట్లు తెలిసినది. హ్జ్రత్ షుక్రాన్ కుమారుడు అబ్దుర్రహ్మాన్‌ను బిన్ షుక్రాన్‌ను హ్జ్రత్ అబూ మూసా వద్దకు హ్జ్రత్ ఉమర్ పంపుచు ఇట్లు వ్రాసిరి. నేను నీ వద్దకు ఒక పుణ్యుడైన వ్యక్తి అనగా అబ్దుర్రహ్మాన్ బిన్ సాలిహ్ షుక్రాన్‌ను పంపుచున్నాను. వీరికి ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానసత్వము నుండి స్వతంత్రత ప్రసాదించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వలసల్లం వీరి తండ్రిని ఎంతో గౌరవించేవారు కనుక నీవు కూడ వీరితో మంచిగా వ్యవహరించుము.

(అల్ అసాబా సంపుటి 5, పుట 31, అబ్దుర్రహ్మాన్ బిన్ షుక్రాన్ ప్రచురణ 2005)

ఇస్లాం బానిసలకు కూడ ఇటువంటి స్థాయి గౌరవము అందించడమే కాక వారి సంతానమునకు కూడ అందించెను. మరో కథనములో ఇట్లు గలదు. హ్జ్రత్ షుక్రాన్ మదీనాలో నివాసముండేవారు. వారికి ఒక గృహము బస్రాలో కూడ వుండెను. హ్జ్రత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో వీరు మృతి చెందిరి.

(అల్ అసాబా సంపుటి 3, పుట 285, షుక్రాన్ ప్రచురణ 2005).


హ్జ్రత్ మాలిక్ బిన్ దహ్‌షమ్ ప్రస్తావన ఇట్లు గలదు. వీరు ఖజ్రజ్ జాతిలోని బనూ ఘనమ్ బిన్ ఔఫ్ వంశమునకు చెందినవారు. వారికి ఫురిఆ అనే ఒక కూతురు కూడ గలదు.

హ్జ్రత్ మాలిక్ బిన్ దహ్‌షమ్ ఉఖ్బా బైఅత్‌లో పాల్గొన్నారా? లేరా? అనే విషయంలో ఉలమాలు ఈ విషయంలో కొన్ని భేదాభిప్రాయాలు కల్గి ఉన్నారు. ఇబ్నే ఇస్‌హాఖ్ మరియు మోసా బిన్ ఉఖ్బా ల దృష్టిలో వారు ఉఖ్బా బైఅత్‌లో పాల్గొన్నారు. మొత్తానికి ఉలమాల భేదాభిప్రాయాలు కొనసాగుతూనే ఉంటాయి. కొన్ని కథనముల ప్రకారము వారు ఉఖ్బా బైఅత్‌లో చేరిరి. బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములే కాక ఇతర యుద్ధములన్నిటిలో హ్జ్రత్ మాలిక్ బిన్ దహ్‌షమ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తోడుగా వుండిరి.

(అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పుట 405-406)

సుహైల్ బిన్ ఉమార్ ఖురైష్ చాలా పెద్ద గౌరవనీయులైన నాయకులలో ఒకరు. అతడు బదర్ యుద్ధంలో అవిశ్వాసుల నుండి పోరాడిరి. హ్జ్రత్ మాలిక్ బిన్ దహ్‌షమ్ అతనిని ఖైదిగా బంధించిరి.

ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఆమిర్ అసద్ తమ తండ్రి హ్జ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ తో ఇలా ఉల్లేఖించిరి. బదర్ యుద్ధములో సుహైల్ బిన్ ఉమార్ పై బాణముతో దాడి చేయగా వారి నరనరములు తెగిపోయినవి. నేను కారుతున్న రక్తం ను అనుసరించాను. హ్జ్రత్



మాలిక్ బిన్ దహ్‌షమ్ అతనిని తల వెంట్రుకలతో పట్టుకొనెను. అతడు నా ఖైది అని నేను అన్నాను. నేనే అతనిపై బాణము విసిరాను అని తెల్పితిని. కాని హజ్రత్ మాలిక్ ఇతడు నా ఖైది అని చెప్పసాగెను. నేనే అతనిని పట్టుకున్నాను. ఆ తరువాత ఇద్దరు అతనిని తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళాము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సొహెల్‌ను వారి ఇరువురి నుండి తీసుకొనెను. రవ్‌హా ప్రాంతములో సొహెల్ హజ్రత్ మాలిక్ బిన్ దహహ్‌షామ్ తప్పించుకొని పారిపోయెను. హజ్రత్ మాలిక్ ప్రజలలో పెద్దగా కేకలు వేసెను. అతనిని పట్టుకొనుటకు ప్రయత్నించసాగెను. అతడు ఎవరికి చిక్కినా అతడిని హతమార్చుమని హుజూర్ (స) ఆదేశించిరి. యుద్ధము కోసం వచ్చెను. ముసల్మానులతో యుద్ధం చేసెను. ఖైదిగా బంధించ బడిన తరువాత పారిపోయెను. మరల సమస్య ఎదురయ్యే అవకాశం గలదు. మొత్తానికి అతడు యుద్ధ ఖైది. అందుకే ఆదేశించడమైనది. కాని అతడు ప్రాణాలతో ఉండవలసింది. సొహెల్ బిన్ ఉమ్రూ ఇతరులకు దొరకవలసింది కాని అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకే చిక్కిరి. కాని ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హతమార్చలేదు. ఒకవేళ ఇతరుల చేతికి చిక్కినచో తప్పకుండా హతమయ్యేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు లభించడం వలన వారు ప్రాణాలతో బయటపడిరి”.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సారీ అనుచరులైన అత్బాన్ బిన్ మాలిక్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా చూపు మందగించినది. నేను నా జాతికి నమాజ్ చదివిస్తాను. వర్షము పడ్డప్పుడు నాకు వారికి మధ్య గల కాలువలో వరద ఉప్పొంగును. నేను వారి మస్జిద్‌నకు చేరుకొని నమాజ్ చదివించలేను. కనుక మీరు నా ఇంటికి వచ్చి నా ఇంట్లో నమాజ్ చేసినచో దానిని నేను మస్జిద్‌గా చేసుకుంటాను. ఇన్ షా అల్లాహ్ రేపు నేను వస్తానని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. కనుక ఒక రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు నా ఇంటికి వచ్చి, ఇంట్లో ఒక మూలాన నమాజ్ చదివించిరి. వీధిలో వున్న మరికొంత మంది చేరుకొనిరి. అందరు గుమికూడిన తరువాత వారిలో ఒకడు మాలిక్ బిన్ దుహ్‌షమ్ ఎక్కడ ? అని అనెను. అతడు దాంబికుడు, అల్లాహ్, అతని ప్రవక్తతో అతనికి అభిమానం లేదని వారిలో ఒకడు అనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇలా అనకండి. అతడు లాఇలాహ ఇల్లల్లాహ్‌ను ప్రకటించుచున్నట్లు మీరు చూడరా? ఈ పదముతో అతడు అల్లాహ్ ప్రీతినే కోరుచున్నాడు. అల్లాహ్, అతని ప్రవక్తకే మంచిగా తెలుసునని విమర్శించిన వ్యక్తి బదులిచ్చెను. దాంబికుల మేలు పట్ల అతనికి శ్రద్ధ వున్నట్లు మాకు కనిపించుచున్నది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. నిర్మల హృదయము వలన దాంబికులకు ప్రచారమందించాలని, వారిని ఆకర్షించాలని వారు ఆశించేవారు కావచ్చును. ఇస్లాం కొరకు వారు సానుభూతి కలిగివుండవచ్చును. కనుక అనుచరులలో అపోహ ఏర్పడి వుండవచ్చును.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లనిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట హజ్రత్ మాలిక్ బిన్ దహ్‌షమ్ దూషించబడిరి. మీరు నా అనుచరులను దూషించకుమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. తబూక్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోట బస చేసిరి. అప్పుడు మస్జిదె జిరార్ గురించి దైవవాని అందెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మాలిక్ బిన్ దుహ్‌షమ్, హజ్రత్ ముయిన్ బిన్ అదీని పిలిపించుకొని మస్జిద్ జిరార్ వైపు పంపిరి. హజ్రత్ మాలిక్ బిన్ దుహ్‌షమ్, హజ్రత్ ముయిన్ బిన్ అదీ అతి వేగంగా బనూ సాలిమ్ జాతి వద్దకు చేరుకొనిరి. ఇది హజ్రత్ మాలిక్ బిన్ దుహ్‌షమ్ జాతియే. నేను ఇంటి నుండి అగ్ని తీసుకొని వచ్చేంత వరకు నాకు గడువు ఇవ్వాలని హజ్రత్ ముయిన్‌తో హజ్రత్ మాలిక్ బిన్ దుహ్‌షమ్ అనిరి. కనుక వారు ఇంటికి వెళ్లి ఖర్జూరపు ఎండిన కొమ్మకు అగ్ని అంటించి తీసుకొని వచ్చిరి. అనంతరం ఇద్దరు మస్జిద్ జిరార్‌నకు వెళ్లిరి. మరో కథనము ప్రకారము మఘ్రిబ్, ఇషా మధ్య వారక్కడికి చేరుకొనిరి. అక్కడికి చేరుకొని, దానిని దహనం చేసి నేల మట్టం చేసిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. బహుశా వీరు తప్పుడు మార్గములో నడుస్తున్నారని కొందరు వ్యక్తులు భావించి, తుదకు వారిని దాంబికులని కూడ అనిరి. కాని అనంతరం అల్లాహ్ తఆలా ఆదేశముతో అల్లాహ్ తఆలా వారి ద్వారనే దాంబికుల కేంద్రమును ధ్వంసం చేసిరి. అల్లాహ్ తఆలా ఈ అనుచరచుల స్థాయి అంతస్థులను పెంచుచు పోవుగాక! అల్లాహ్ తఆలా ఆదేశములేమిటి? ఎంత వరకు మనము వాటిని పూర్తి చేస్తున్నామో మనము మన ఆత్మ పరిశీలన చేసుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాకా!

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి. సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్ధముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్ధుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

## బాలలకు విద్యా బుద్ధులు నేర్పించు మార్గములు.
## బాల్యం నుండే పిల్లలకు గౌరవ మర్యాదలను నేర్పించవలెను.

## హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫాతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు గారి సూచనలు, సలహాలు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (అహ్మదియ్యా జమాఅత్ రెండవ ఖలీఫా గారు) రజియల్లాహ్ తాలా అనుహు ఈ విధముగా ఉపదేశించిరి:

“ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిల్లలకు బాల్యం నుండే సంస్కారం నేర్పించవలెనని ఉపదేశించిరి. అంతేగాకా వారు (స) తమ సన్నిహితులకు, అనుబంధ పిల్లలకు సంస్కారం నేర్పించి ఒక ఉదాహరణగా నిలిచిరి. హదీసులలో ఇలా ప్రస్తావన గలదు: ఇమాం అసన్ (ర) బాల్యములో ఒక రోజు భుజించుచుండగా హుజూర్ (స) ఇలా తెల్పిరి:

**కుల్ బియమీనుక వ కుల్ మిమ్మా యలీక**

(బుఖారి కితాబుల్ ఇత్అమతి బాబ్ వతస్మియతి అలా త్తామి వల్ అకల బిల్ యమీన్)

అనగా కుడి చేతితో భుజించుము, నీ ముందు భాగం నుండి భుజించుము. అప్పుడు హజ్రత్ ఇమాం అసన్ (ర) వయస్సు సుమారు రెండున్నర సంవత్సరములు మాత్రమే. మన దేశంలో ఒకవేళ పిల్లలు మొత్తము అన్నంను ఒకేసారి కలపడం, మూతికి అంటించుకోవడం వంటివి చేస్తుంటారు. అంతేగాకా చుట్టు ప్రక్కల వారి దుస్తువులకు కూడ అన్నం మరకలను అంటిస్తుంటారు. అయినా కూడ తల్లిదండ్రులు వారి చేష్టలు చూస్తూ ఆనందిస్తుంటారు. లేదా అది సహజమేనని భావిస్తుంటారు. వారి ఉద్దేశం పిల్లలకు క్రమ శిక్షణ నేర్పించడం కాదు. ఇతరులకు వారి పిల్లల చేష్టలు చూపించడమై ఉంటుంది. హదీసులో మరొక కథనము ఇలా గలదు. బాల్యంలో హజ్రత్ ఇమాం అసన్ (ర) ధాన ధర్మాలకు చెందిన ఒక కర్జూర పండును నోటిలో వేసుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు వారి నోటిలో వ్రేలు వేసి ఆ కర్జూర పండును బయటకు తీసిరి. (బుఖారి కితాబు జ్జకాత్, బాబ్ మా యజ్కురూ ఫి స్సదఖాతి లిన్నబియ్యా సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ కథనములో గల అర్థం ఏమిటనగా, నీవు పని చేసి సంపాదించుకొని జీవనం కొనసాగించుము గాని, ఇతరులకు భారం కాకూడదు.

మొత్తానికి బాల్యంలో నేర్పిన క్రమ శిక్షణయే తరువాత కాలంలో అతడు కోరుకున్న స్థాయికి చేరుకొనుటకు తగిన విధముగా దోహదపడుతుంది. అందువలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లు తెల్పిరి:

“పిల్లలు స్వచ్ఛమైన స్వభావంతోనే జన్మిస్తారు, కాని వారి తల్లి దండ్రులు వారిని ముసల్మానుగా, హిందువులుగా, క్రైస్తవులుగా, యూదులుగా మారుస్తుంటారు.”

**(బుఖారి కితాబుల్ ఖదర్, బాబ్ వల్లాహ్ ఆలము బిమా కానూ ఆమిలీన్)**

ఈ హదీసు యొక్క అర్థం ఇలా అని కాదు. అనగా పిల్లలు యవ్వనంలోకి అడుగు పెట్టగానే తల్లిదండ్రులు వారిని బలవంతముగా చర్చికి తీసుకెళ్ళి క్రైస్తవులుగా మార్చరు. ఈ హదీసు భావం ఏమిటనగా పిల్లలు తల్లిదండ్రుల నడవడికను, ప్రవర్తనలను చూసి వారి తల్లిదండ్రుల వలే నడుచుకుంటారు. పిల్లలు ఎక్కువగా ఇతరులను అనుసరిస్తుంటారు. కావున తల్లిదండ్రులు వారికి సరైన క్రమ శిక్షణను నేర్పించనిచో వారు ఇతరులను అనుసరిస్తుంటారు. పిల్లలను స్వాతంత్రముగా వదిలి వేయాలి, వయస్సుకు వచ్చాకా వారే అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారని కొందరు అంటూ ఉంటారు. కాని నేను తెల్పునది ఏమనగా, పిల్లలు ఇతరుల మాటలు విననిచో వాస్తవానికి వారు పెద్దవారైన తరువాత కేవలం అహ్మదియ్యత్‌ను గూర్చియే విన్నచో వారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తుంటారు. కాని ఒకవేళ ఇతరుల మాటలు విన్నచో, ఇతర దృశ్యాలు చూసినచో వారు వేటినైతే వింటారో, వేటినైతే చూస్తారో వాటి వైపే ఆసక్తిని పెంచుకొని వాటి కనుగుణముగానే మారుతుంటారు. దేవదూతలు వారి మాటలను వినిపించనిచో దెయ్యాలు వారికి వేదాలు వల్లిస్తాయి. మంచి విషయాలు వారికి నేర్పించనిచో వారు చెడు విషయాలను అలవర్చుకుంటారు, చెడ్డవారిగా మారిపోతుంటారు.

**శిక్షణ నిచ్చు మార్గములు:**

నేను ఇప్పుడు శిక్షణనిచ్చు మార్గములను గూర్చి తెలిపెదను.

(1) పిల్లలు జన్మించగానే ముందుగా వారి చెవిలో కుడి చెవిలో అజాన్, ఎడమ చెవిలో అఖామత్ నివ్వాలి.

(2) పిల్లలను ఎల్లప్పుడూ పరిశుభ్రముగా ఉంచవలెను. మల మూత్రములను వెను వెంటనే కడగాలి. బహుశా కొందరు ఈ పని మహిళలదని అందురు. కాని ఇది సమంజసం కాదు. ఈ ఆలోచన ముందుగా పురుషులలో వచ్చినచో ఆ తరువాత వెనువెంటనే మహిళలో కూడ వచ్చును. పరిశుభ్రముగా లేని పిల్లలకు స్వచ్ఛమైన ఆలోచనలు ఎక్కడి నుండి వచ్చునని పురుషులు మహిళలకు నచ్చజెప్పాలి. కాని ఈ విషయంలో సాధారణముగా శ్రద్ధ వహించక పోవడంను మనము చూస్తూనే ఉంటాము. పిల్లలను బాహ్యముగానే పరిశుభ్రముగా ఉండుటకు తగు జాగ్రతలు తీసుకోనప్పుడు, అంతర్గత పరిశుభ్రత వైపు ఎలా దృష్టి మరలును?. పిల్లలు బాహ్యముగా పరిశుభ్రముగా ఉన్నప్పుడే దాని ప్రభావం వారి ఆత్మపై పడుతుంది. ఎందుకనగా మలినాల వలన జనించు చెడుల నుండి రక్షించబడును. మలినాల వలనే పిల్లలలో చెడు తత్వం కలుగుతుందని వైద్య శాస్త్రం చెబుతుంది. పిల్లల శరీర అంగములు పరిశుభ్రముగా లేనిచో దురద వచ్చును, ఆ సమయంలో వారు దురదను రాయడం మొదలు పెట్టినచో వారికి ఒక అనుభూతి కల్గును. ఆ విధముగా వారికి కామ వాంచల కోరికల జ్ఞానం కల్గుతుంది. ఒకవేళ పిల్లలను బాల్యము నుండి శుభ్రముగా ఉంచినచో, వారు పెరుగుతున్న కొద్దీ వారికి ఆయా అంగాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలియపర్చినచో వారు కామ వాంచల ప్రభావం నుండి దూరంగా ఉంటారు. ఈ శిక్షణను కూడ పిల్లలు యవ్వనంలోకి అడుగు పెడుతున్న సమయంలోనే ప్రారంభించాలి.

(3) పిల్లలకు సమయాను కూలంగా ఆహారమును అందించ వలెను. ఈ అలవాటు ద్వారా పిల్లలు వారి కోరికలను అనుచుకోగలరు. ఫలితముగా వారు అనేక పాపముల నుండి రక్షించబడుదురు. దొంగతనం, దోపిడి, ఆక్రమణల వంటి అనేక చెడు అలవాట్లు, కోరికలను అనుచుకోలేక పోవడం వలనే కల్గుతాయి. ఎందుకనగా అలాంటి వారికి తమ ఉద్రేకములను అదుపులో పెట్టుకొను సామర్థ్యం ఉండదు. అందుకు కారణం ఏమిటనగా పిల్లవాడు అరువగానే తల్లి పాలు ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాస్తవానికి అలా చేయకూడదు. ఒక నిర్ణయిత సమయంలోనే పాలను పట్టించాలి. అదే విధముగా పెరుగుతున్న పిల్లలకు సమయం ప్రకారం భోజనం చేసే అలవాటును అలవర్చాలి. ఫలితముగా వారిలో ఈ క్రింది లక్షణాలు కల్గుతాయి. (1) సమయ పాలన, ఆత్మ విశ్వాసం. (2) కోరికలను అనుచుకోవడం. (3) ఆరోగ్య వంతముగా ఉండడం. (4) కలసి పని చేయు లక్షణం అలవాటు అవుతుంది. ఎందుకనగా ఇలాంటి పిల్లలలో స్వార్థం, అహంకారము ఉండదు. వారు అందరితో కలసి మెలసి భోజనం చేయుదురు. (5) వృధా ఖర్చులు చేయరు. పదే పదే తినుబండారములు కొనుగోలు చేయు పిల్లలు వాటిలో కొంత భాగాన్ని ఆరగిస్తారు, కొంత భాగాన్ని వృధా చేస్తుంటారు. కాని నిర్ణయిత సమయంలో నిర్ణయిత పరిమితి ప్రకారం వారికి భోజనం అలవాటు చేసినచో వారు దేనిని వృధా చేయరు. ఈ విధముగా పిల్లలలో కొద్ది పాటి సామాగ్రితోనే తమ అవసరాలను తీర్చుకొను అలవాటు, మరియు వాటి ద్వారనే తమ కోరికలను నెరవేర్చుకొను అలవాటు వారిలో కల్గుతుంది. (6) అత్యాశను ఎదురించే స్వభావం వారికి ఉండును. ఉదా॥ రోడ్డుపై నడిచే ఒక బాలునికి కనిపించిన వస్తువును కొనుగోలు చేయాలని ఉంటుంది. ఆ సమయంలో మనము కొని ఇవ్వనిచో వారు తమ కోరికను అణిచివేసుకుందురు. పెద్ద వారైనాక కూడ వారు తమ కోరికలను వదులుకొను అలవాటును అలవర్చుకొందురు.

అదే విధముగా ఇంట్లో ఏదేని తిను పదార్థములు ఉన్నచో, వాటిని పిల్లలు అడిగినప్పుడు భోజన సమయంలో ఇచ్చెదనని బుజ్జగించవలెను. ఫలితముగా వారు తమ మనోవాంచనలను త్రొక్కిపెట్టుకొను అలవాటును అలవర్చుకొందురు.

రైతులు చెరుకు, ముల్లంగి, క్యారెట్, బెల్లం వంటి వాటి విషయంలో పై విధానాన్ని అనుసరించవచ్చును.

(4)పిల్లలకు నిర్ణయిత సమయంలో మల విసర్జన చేయు అలవాటును అలవర్చాలి. దీని వలన పిల్లలు ఆరోగ్యముగా ఉంటారు. అంతకు మించి వారి శరీర అంగాలు నిర్ణయిత సమయం ప్రకారం పని ప్రారంభిస్తాయి. నిర్ణయిత సమయంలో మల విసర్జన చేయడం వలన అదే సమయానికి ప్రేగులు కూడా అలవాటు పడుతాయి. యూరప్‌లో కొందరు ఇది మల విసర్జన సమయం అని కూడ చెప్పుకుంటారు. ఎందుకనగా నిర్ణయిత సమయానికే వారు అలవాటు పడుదురు. అందుకే పిల్లల విషయంలో ఇది చాలా ముఖ్యము.

సమయం ప్రకారం పని చేసే పిల్లలకు నమాజ్ మరియు రోజాలను క్రమం తప్పకుండా పాటించెదరు. శ్రమతో కూడిన పనులను కూడ వారు వాయిదా వేసుకోరు. అంతేగాకా అనవసర ఉత్సాహంను ప్రదర్శించరు. ఎందుకనగా సమయానికతీతంగా పని చేయువారికే అధిక ఉత్సాహం కల్గుతుంది. ప్రత్యేకించి సమయానికతీతముగా భోజనం చేయడం. ఉదా॥ పిల్లలు ఆట, పాటలలో నిమగ్నమై భోజన సమయంను మర్చిపోతుంటారు. అలాంటి సమయంలో తల్లి పిలిచినా కూడ వారు రాకుండా ఆటలు ఆడుతుంటారు. వారు వచ్చిన తరువాత కొద్ది సేపు ఆగుము భోజనమును వేడి చేస్తాను అని తల్లి అంటుంది.. కాని వారికి ఆకలి వేస్తుంటుంది అందుకే పిల్లలు ఏడవడం ప్రారంభిస్తారు. అంతేగాకా అనవసర ఉత్సాహం చూపుతారు. ఎందుకనగా ఆకలిగా ఉన్నప్పుడే భోజనానికి వస్తారు. అందుకే వారు ఆకలిని తట్టుకోలేరు. అందుకే వారు ఏడవడం ప్రారంభిస్తారు.

(5) అదే విధముగా వారికి సరిపడునంత అహారమును మాత్రమే ఇవ్వాలి, అప్పుడే వారికి పొదుపు గూర్చి తెలుస్తుంది. అత్యాశ దూరమవుతుంది.

(6) రకరకాల వంటకాలు వండి పెట్టాలి. మాంసం, కూరగాయలు, పండ్లు మొ॥నవి తినిపించాలి. ఎందుకనగా రకరకాల వంటకాల ద్వారా వివిధ లక్షణాలు జనించుతాయి. అందుకే వివిధ సులక్షణాల కోసం రకరకాల వంటకాలు తప్పనిసరిగా వడ్డించాలి. బాల్యంలో పిల్లలకు మాంసం తక్కువ, కూరగాయలు ఎక్కువగా ఇవ్వాలి. ఎందుకనగా మాంసం ఉద్రేకమును పెంచుతుంది, పిల్లలకు బాల్యంలో ఉద్రేకము తక్కువగానే యుండాలి.

(7) పిల్లలు కొద్దిగా పెరగడంతోనే వారితో ఆడించుతూ, పాడించుతూ పనులు చేయించాలి. ఉదా॥ వంట గిన్నెలు తీసుక రమ్మని చెప్పడం. ఇక్కడి వస్తువును అక్కడ పెట్టు, అక్కడి వస్తువును ఇక్కడికి తీసుకరా అని నేర్పించడం. ఇలాంటి చిన్న చిన్న పనులు చేయించాలి. కొంత సమయం వరకు వారినే ఆడుకోనివ్వాలి.

(8) పిల్లలకు వారిపై వారికి నమ్మకం కలిగేలా చూడాలి. ఉదా॥ ఏదేని వస్తువు ఎదురుగా ఉన్నా కూడా అది ఇప్పుడు కాదు, ఫలాన సమయంలో తీసుకుందువులే అని నచ్చజెప్పాలి. అంతేగాని ఆ వస్తువును దాచకూడదు. అలా చేసినచో పిల్లలకు దొంగతనం అలవాటు అవుతుంది.

(9) పిల్లలను అతిగా గారాభం చేయకూడదు, అతిగా ముద్దులు పెట్టుకోవడం వలన, అతిగా దగ్గరికి తీసుకోవడం వలన వారిలో అనేక చెడులు జనించుతాయి. అతడు ఏ సమావేశానికి వెళ్ళిన అందరు అతనిని పొగడాలని కోరుకుంటాడు. ఫలితముగా అతని లక్షణాలలో బలహీనత ఏర్పడును.

(10) తల్లిదండ్రులు త్యాగ స్ఫూర్తితో ముందుకు నడిపించవలెను. ఒకవేళ పిల్లలు అనారోగ్యమునకు గురి అయినచో వారికి నచ్చని వంటకాలు, వస్తువులను వారికి తినిపించకూడదు, వారికి ఇవ్వకూడదు. అంతేగాకా వారు ఇంట్లోకి తీసుక రాకూడదు. అంతేగాకా మీరు తీనకూడదు కావున మీకోసం మేము కూడ వదిలి వేసామని వారికి నచ్చజెప్పాలి. ఫలితముగా పిల్లలలో కూడ త్యాగ స్ఫూర్తి పెరుగుతుంది.

(11) అనారోగ్య సమయంలో పిల్లల విషయంలో చాలా జాగ్రతలు తీసుకోవాలి. ఎందుకనగా పిరికితనం, స్వార్ధం, కోపగించుకోవడం, ఉద్రేకములను అదుపులో పెట్టుకోక పోవడం వంటివి ఇలాంటి దీర్ఘకాలిక అనారోగ్యముల వలనే అలవాటు పడిపోతాయి. కొందరు ఇతరులను పిలిపించుకొని తమ వద్ద కూర్చొబెట్టుకుందురు. కాని మరి కొందరు వారి వద్ద నుండి ఎవరైన వెళ్ళిన కూడా నీకు కనిపించడం లేదా? గ్రుడ్డివాడవా? అని కోపగించు కొందురు. ఈ అసహనం దీర్ఘ కాలిక వ్యాదుల వలన కల్గుతాయి. అనారోగ్యములో రోగికి విశ్రాంతి చేకూర్చడం జరుగుతుంది. ఫలితముగా అతడు విశ్రాంతి పొందడం తన బాధ్యతగా భావిస్తాడు, అందుకే ఎప్పటికి విశ్రాంతిని కోరుకుంటాడు.

(12) పిల్లలకు భయంకరమైన కథలు వినిపించకూడదు. వాటివలన వారిలో పిరికితనం కల్గుతుంది. అలాంటి పిల్లలు పెద్ద వారైన తరువాత సాహసోపేతమైన కార్యములు చేయలేరు. పిల్లలో పిరికి తనం కల్గినచో వారికి సాహసోపేతమైన కథలు వినిపించాలి. సాహసవంతులతో ఆటలు ఆడిపించాలి.

(13) పిల్లలు తమ ఇష్టము ప్రకారమే మిత్రులను ఎంచుకోకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఎవరిలో ఉత్తమ లక్షణాలు గలవో వారినే తమ పిల్లలకు తల్లి దండ్రులు మిత్రులుగా ఎన్నుకోవాలి. ఇందులో తల్లి దండ్రులకు కూడ లాభం చేకూరుతుంది. పరస్పరం సహాయ సహకారములు కూడ కొనసాగును. ఎందుకనగా తల్లిదండ్రులే తమ పిల్లలతో స్వయముగా మీరు ఫలాన వారితో ఆటలు ఆడుకోండి అని సూచించినచో పరోక్షముగా పిల్లల గుణగణాలను కూడ పరీక్షించుతున్నట్లే భావం.

(14) పిల్లలకు వారి వయస్సుకు తగినట్లుగా బాధ్యతలను గుర్తించు విధముగా పనులు అప్పగించవలెను. ఫలితముగా వారిలో బాధ్యత కూడ పెరుగుతుంది. ఒక కథ ప్రాచుర్యము పొందినది. ఒక తండ్రికి ఇరువురు కుమారులుండే వారు. అతడు ఇరువురు కుమారులను తన వద్దకు పిలిపించుకొని ఒక ఆపిల్‌ను ఇస్తూ ఇరువురు పంచుకొని తినండి అని చెప్పెను. వారు ఆపిల్ తీసుకొని వెళ్ళుతుండగా ఎలా పంచుకోవాలో తెలుసునా? అని ప్రశ్నించెను. మాకు తెలియదని కుమారులు సమాధానం ఇచ్చిరి. తండ్రి ఇట్లు సమాధానం ఇచ్చెను: పంచిపెట్టువారు తక్కువ తీసుకొండి, ఇతరులకు ఎక్కువ ఇవ్వండి. ఇది విన్న కుమారుడు అలాగైతే రెండవ వాడినే పంచిపెట్టమని చెప్పుమని తెలుపెను. ఆ కుమారుడిలో మొదటి నుండే చెడు అలవాట్లు గలవని అర్థం అవుచున్నది. దానితో పాటు మనకు తెలియు మరో విషయం ఏమిటనగా ఒకవేళ బాధ్యత తీసుకున్నచో ఇతరులకు తనపై ప్రాధాన్యత ఇవ్వవలసి వచ్చునని భావించి ఉండవచ్చును. ఇలాంటి అలవాట్లు అలవర్చుకోవడం కోసం ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆడడం ముఖ్యము.

కాని ఆటల ద్వారా కూడ ఎలాంటి చెడు అలవాట్లు అలవర్చు కోకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. సాధారణముగా మనకు కనిపించు విషయం ఏమిటనగా, తల్లిదండ్రులు అనవసరముగా తమ పిల్లల పక్షమున నిలుస్తుంటారు. తమ పిల్లలు చెప్పినట్లు ఇతర పిల్లలు వినాలని ఒత్తిడి చేస్తుంటారు. ఇలా చేసినచో పిల్లలు తమ మాటనే నెగ్గించుకోవాలని మొండి వైఖరిని ప్రదర్శిస్తారు.

(15) మీరు మంచి వారు, ఉత్తములు అని పిల్లల మనస్సులో ఆలోచనలు కల్గించాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంత మంచి పద్ధతిని నేర్పించిరనగా, పిల్లలను తిట్టకూడదు, ఎందుకనగా పిల్లలను తిట్టునప్పుడు దేవదూతలు తథాస్తు! అని అంటారు. ఫలితముగా పిల్లలు అదే విధముగా తయారు అవుతారు.

దీని అర్థం ఏమిటనగా, దేవదూతలు కర్మలకు ప్రతిఫలములు బహిర్గతము చేయుదురు. ఎప్పుడైనా పిల్లలను నీవు చెడ్డవాడివిరా! అని అన్నచో వారు తమ హృదయంలో తమను తాము చెడ్డవారిగానే భావించుకొందురు. అందుకే పిల్లలను తిట్టకూడదు. అంతకు మించి ఉన్నత లక్షణాలను నేర్పించవలెను. ఎల్లప్పుడూ పిల్లలను ప్రోత్సహించవలెను.

(16) పిల్లలలో మొండి వైఖరి కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఒకవేళ పిల్లవాడు ఏదేని విషయంలో పట్టువీడనిచో వారిని మరొక పనిలో నిమగ్నం చేయడమే అందుకు సరైన వైద్యం. ఆ పట్టింపుకు గల కారణాలేమిటో తెలుసుకొని దానిని పరిష్కరించడమే ఉత్తమ మార్గము.

(17) పిల్లలతో మీరు అనే పదాన్ని ఉపయోగించుతూ సంభాషించాలి. ఎందుకనగా పిల్లలు అనుసరించడంలో చాలా ముందుంటారు. ఒకవేళ వారితో నీవు అనే పదమును ఉపయోగిస్తూ సంభాషించినచో వారు కూడ మిమ్ములను నీవు అనే సంభాషించెదరు.

(18) పిల్లల ముందు అబద్ధం, గర్వం, నిందించడం చేయకూడదు. ఎందుకనగా వారు కూడ ఇలాంటి వాటిని నేర్చుకుంటారు. సాధారణముగా తల్లిదండ్రులే పిల్లలకు అబద్ధం పలకడం నేర్పిస్తుంటారు. తల్లి పిల్లల ముందు ఏదో ఒక పని చేస్తుంది. కాని తండ్రి ప్రశ్నించినప్పుడు నేను ఆ పని చేయలేదని సమాధానం ఇస్తుంది. దీని ద్వార పిల్లలు కూడ అబద్ధం పలుకుతుంటారు. అంటే పిల్లలు లేని సమయంలో అబద్ధం ఆడమని నేను తెలుపడం లేదు. ఇలాంటి లోపాల నుండి మీరు తప్పించుకోలేనప్పుడు కనీసం పిల్లల ముందైనా ఈ అలవాటును వీడుటకు ప్రయత్నించగలరు. ఈ విధముగా ఈ వ్యాధిని రాబోవు తరం వారిలో ప్రవహించకుండా తగు జాగ్రతలు తీసుకొనుము.

(19) పిల్లలను అన్ని రకాల మత్తు పదార్థాల నుండి దూరముంచవలెను. మత్తు పదార్థాల వలన పిల్లల అంగములు బలహీనత చెందును. దీని వలన అబద్ధమాడు అలవాటు కూడ అలవర్చుకుంటుంది. మత్తును సేవించు వారు గ్రుడ్డిగా ఇతరులను నమ్ముతారు. ఒక వ్యక్తి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్(ర) గారి బంధువు. ఒకసారి ఒక బాలుడిని తీసుక వచ్చి, పరిచయం చేస్తూ, ఇతన్ని కూడ నేను నా వలే తీర్చిదిద్దెదనని తెలుపసాగెను. అతడు మత్తు సేవించుతాడు, అతనికి ధర్మముతో ఎలాంటి అనుబంధము లేదు. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) నీవు చెడిపోయావు, అతనిని ఎందుకు చెడగొట్టాలని నిర్ణయించుకున్నావని మందలించిరి. అయినా కూడ అతడు వినలేదు. మరొక సమయంలో ప్రథమ ఖలీఫా (ర) గారు ఆ బాలుడిని తన వద్దకు పిలుచుకొని, అతని వెంట ఎందుకు తిరుగుచున్నావు;, నీకు

ఎందుకు బుద్ధి లేదు. ఏదైనా పని చూసుకోవచ్చును కదా! అని నచ్చజెప్పగా, ఆ బాలుడు అతనిని వీడి వెళ్ళిపోయెను. కాని కొన్ని రోజుల తరువాత ఆ వ్యక్తి మరో బాలుడిని తీసుకొని వచ్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) తో ఇప్పుడు ఇతనిని చెడగొట్టి చూడు? అని అడిగెను. ఆ వ్యక్తి నుండి బాలుడిని దూరం చేయడమే అతని దృష్టిలో చెడగొట్టడం. అందుకు ఖలీఫా గారు నా వద్ద డబ్బు తీసుకొని వెళ్ళి ఏదేని పని చేసుకొమ్మని ఆ బాలుడికి పదే పదే నచ్చజెప్పెను, అయినా కూడ ఆ బాలుడు వినలేదు. చివరికి హుజూర్ గారే ఆ వ్యక్తితో ఇతనికి నీవు ఏమి నేర్పించావు?, ఎందుకు నిన్ను వదలి వెళ్ళడం లేదని ప్రశ్నించగా! ఆ వ్యక్తి నేను అతనికి మత్తు పదార్థాము అలవాటు చేసినాను. అందుకే అతనిలో బలహీనత ఏర్పడినది. కావున అతడు నన్ను వదిలి వెళ్ళలేదని సమాధానం ఇచ్చెను. మొత్తానికి మత్తు వలన బుద్ధి మందగించి పోతుంది.

అబద్ధం అన్నింటికన్న భయంకరమైన వ్యాధి. ఎందుకనగా అది చాలా సూక్ష్మ మార్గాల ద్వారా జనిస్తుంది. ఈ వ్యాధి నుండి ప్రత్యేకించి పిల్లలను దూరముగా ఉంచాలి. కొన్ని కారణాల వలన కూడ ఈ వ్యాధి పిల్లలలో స్వయంగా జనిస్తుంది. ఉదా॥ పిల్లలకు మేధ శక్తి చాలా ఎక్కువగా ఉంటుంది. ఏదేని విషయమును విన్నవెంటనే దానిని పోలిన విషయమును కూడ తయారు చేస్తారు. మా సోదరి బాల్యంలో ప్రతి రోజు ఒక పెద్ద కలను మాకు వినిపించేది. ప్రతి రోజు ఇంత పెద్ద కలలు ఏవిధముగా వచ్చేవని మేము ఆశ్చర్యపోయే వారము. చివరికి మా సోదరి నిద్రకు ఉపక్రమించే ముందు ఆలోచించుకునే ప్రతి ఆలోచనను కలగా భావించి మాకు వినిపించేది. అనగా పిల్లలు ఆలోచించిన విధముగానే వారికి కలలు వచ్చును. అదే విధముగా వారిలో అబద్ధం అలవర్చుకపోవును. అందుకే ఆలోచనలు వేరు , వాస్తవము వేరని పిల్లలకు నచ్చజెప్పవలెను. ఊహాగానాల వాస్తవికతను పిల్లలకు తెల్పినచో వారు అబద్ధం నుండి కూడ బయట పడుదురు.

(20) పిల్లలను ఒంటరిగా వదిలి వేయకూడదు, ఒంటరిగా ఆడు కోనివ్వరాదు. అదే విధముగా నగ్నంగా ఉంచకూడదు.

(21) తమ తప్పులను వెంటనే ఒప్పుకొను విధముగా పిల్లలకు శిక్షణ నివ్వాలి. అందుకు ఈ క్రింది మార్గాలను అనుసరించాలి. (1) వారి ముందు తమ తప్పులను కప్పి పుచ్చుకోరాదు. (2) ఒకవేళ పిల్లలతో ఏదేని పొరపాటు జరిగినచో వారు ఏదో పెద్ద మొత్తములో నష్టపోయినట్లు వారిలో భావన కల్గే విధముగా వారి పట్ల సానుభూతిని చూపించాలి. అంతేగాకా ఆ పొరపాటు వలన ఇంత పెద్ద నష్టము వాటిల్లినదని వారికి నచ్చజెప్పాలి. (3) ఇక ముందు పిల్లలు ఇలాంటి పొరపాట్లు చేయకుండా ఉండుటకు తగు ముందు జాగ్రత్తలు తీసుకొనుచూ వారితో ఎంత ఆప్యాయతగా సంభాషించ వలెననగా, తన తప్పిదము వలన తన తల్లి దండ్రులు ఎంతగానో బాధపడుచున్నారనే భావన వారిలో కల్గవలెను. ఉదా॥ జరిగిన నష్టానికి పిల్లల ముందే నష్టపరిహారం చెల్లించినచో నష్టము వలన మంచి జరుగదనే ఆలోచన పిల్లలకు కల్గుతుంది. పరిహార సిద్ధాంతము చాలా చెడ్డది. కాని పిల్లలకు అవగాహన కల్పించుటకు ఇదొక ఉత్తమమార్గము. (4) పిల్లలను వేరుగా తీసుకెళ్ళి మందలించవలెను.

(22) పిల్లలను కొంత ధనానికి యజమానులను చేయాలి. ఫలితముగా వారిలో ఈ క్రింది లక్షణాలు మెరుగు దిద్దుకొనును. (1) సద్ఖా చెల్లించు అలవాటు. (2) పొదుపు. (3) బంధువులకు సహాయ పడడం. ఉదా॥ పిల్లల వద్ద మూడు రూపాయలు ఉన్నచో ఒక రూపాయితో ఏదైన తినుబండారములు కొనుగోలు చేసి అందరితో కలసి తినుము, రెండవ రూపాయితో ఏదేని ఆట వస్తువు కొనుగోలు చేసి ఆడుకొమ్ము, మూడవ రూపాయితో సద్ఖా ఇవ్వుమని నేర్పించాలి.

(23) అదే విధముగా పిల్లల వద్ద ఉమ్మడి వస్తువులు కూడ ఉంచాలి. ఉదా॥ ఏదేని ఒక ఆట వస్తువును అందరికి ఉమ్మడి ఆస్థిగా వారికి ఇస్తూ, దీనితో మీ అందరు ఆడుకోవాలి, దీనిని చెడగొట్ట కూడదని వారికి నేర్పించాలి.

(24) పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పించాలి.

(25) పిల్లలతో వ్యాయామం చేయిస్తూ, వారిని ఆరోగ్యముగా ఉంచుటకు ప్రయత్నించాలి. ఎందుకనగా ఈ అలవాటు ధార్మిక వృద్ధికి, మనో సంస్కరణకు ఎంతో దోహద పడును.

**(మిన్‌హాజ్ తాలిబైన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పుట 200-207)**

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన 2018

సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో “ధార్మిక శాఖ”ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 112 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2015 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిస్ట్రీ ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2015 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఔత్సాహికులకు 3 ఆగస్టు 2015 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బీ, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. **జమాకుముల్లాహు తాలా అహ్‌సనల్ జజా.**

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిఫోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 14 JUN 2018 Issue No. 24**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## కెనడాలో నిర్వహించిన శాంతి సదస్సులో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన ప్రసంగము. (గత సంచిక తరువాత)

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: దాని ప్రతిఫలం స్వాభావికముగా కోపం, ఆవేధన రూపంలో బహిర్గతమవుతుంది. వారి ఈ ద్వేషము కేవలం వారి ప్రభుత్వ మార్గదర్శకుల వరకే పరిమితం కాకుండా సంపదను ఆక్రమించాలనే తపన, ఈర్ష్య ఉండి ఇతరుల ప్రయోజనాలను పట్టించుకోకుండా కేవలం తమ స్వాప్రయోజనాల గూర్చే ఆలోచించే శక్తివంతమైన దేశాలపై కూడ ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వాలు ఇలాంటి విషయాలలో న్యాయబద్ధముగా నడుచుకోవాలి. స్వంత ప్రయోజనాలను వీడి ప్రపంచ శ్రేయస్సును దృష్టియందుంచుకోవాలి. ఒకవేళ ఇస్లాం బోధనలను ఖచ్చితముగా పాటించినచో ప్రపంచములో ఉన్న ఈ అశాంతిని, అభద్రత భావంను శాశ్వతముగా దూరం చేయవచ్చును.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: వాస్తవమేమనగా నేడు ముస్లింలు స్వయముగా ఇస్లాం బోధనల అనుసారం నడుచుకోవడం లేదు. ఈ కారణం వలనే నేడు వారి దేశాలు వారి ఆధినము నుండి ఇతరుల చేతులలోకి వెళ్ళుచున్నవి. ఇదెంతో బాధకరమైన విషయం. అనేక జాతులు, అనేక రాజ్యాల మధ్య శాంతిప్రధమైన వాతవరణమును నెలకొల్పుటకు అనువైన బోధనలను అల్లాహ్ తాలా ప్రత్యక్షముగా ముసల్మానులకు అందించడమైనది. అయినా కూడ ఈ ముసల్మానులే ఇతరులను మించి తమ దేశానికే ద్రోహం తలపెట్టుచున్నారు. ఇస్లాం కేవలం న్యాయము, ధర్మము, దయా, కరుణ వంటి బోధనలను బోధిస్తున్నది. కాని ముస్లిం ప్రపంచములో కేవలం అత్యాశ, విధ్వేషమే మనకు అధికముగా కనిపిస్తుంది. అంతమాత్రమునే నేడు ప్రపంచములో నెలకొన్న అశాంతి, అభద్రత భావమునకు కారణము మనము ముసల్మానులే నని చెప్పలేము. ప్రపంచపు అగ్ర రాజ్యాలు కూడ న్యాబద్ధమైన ఫాలసీలను అనుసరించక పోవడం కూడ ఇందుకు ఒక ముఖ్య కారణమే. వాస్తవానికి ఇవి మండే మంటపై పేట్రోల్ చల్లినట్లుగా వ్యవహరిస్తున్నాయి. అందువలనే అనిచ్ఛితితో కూడిన పరిస్థితులు ఏర్పడినవి. ఇంకా ఏర్పడుతూనే ఉన్నాయి. ఈ అగ్ర రాజ్యాలు ప్రపంచ సుస్థిరతకు పాటుపడే బదులు తమ స్వార్థ్య ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్నాయి. అంతేగాకా ఈ అలజడులతో కూడిన వాతవరణం నుండి లాభము పొందుటకు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని అగ్ర రాజ్యాలు ముస్లిం దేశాలతో ఆయుధాల వ్యాపారం నిర్వహిస్తున్నాయి. మరికొన్ని అగ్ర రాజ్యాలు ఉగ్రవాదులకు, దేశ ద్రోహులకు ఆయుధాలు సరఫరా చేస్తున్నాయు.

అన్నింటిని మించి పశ్చిమ దేశాలలో తయారు చేయబడుచున్న అణ్వాస్త్రాలు కూడ ఉగ్ర మూకల చేతులకు జిక్కినవి. ఈ విధముగా ఈ అలజడులను బాహ్యాముగా కూడ ప్రోత్సహించడం జరుగుతుంది. నేను తెల్పుచున్న ఈ విషయాలు క్రొత్తవి కానేకాదు, ప్రజలు ఈ విషయాలను ఎప్పటి నుండో ప్రస్తావిస్తూనే వస్తున్నారు.

వీటన్నింటిని మించి మిక్కిలి బాధకు గురి చేయు మరో అంశం ఏమిటనగా, అగ్ర రాజ్యాలు కూటములుగా ఏర్పడుచున్నవి. అభివృద్ధి చెందుతున్న దేశాల కన్న అగ్ర రాజ్యాల ప్రభావమే ప్రపంచముపై అధికముగా ఉన్నది. కావున ఈ కూటమిల ఏర్పాట్లు రాభోవు కాలంలో ఎంతో భయకరమైన పరిస్థితులను నెలకొల్ప వచ్చును. ఇలాంటి అపాయకరమైన అంశాలను మనము ఎంతో త్వరగా పరిష్కరించుకోవాలి. లేనిచో మూర్ఖత్వంతో కూడిన వారి నడవడిక ప్రళయదినమును తలపించు విధముగా జరుగు యుద్ధమునకు బాటలు వేయుచున్నది. ఈ యుద్ధం ఫలితము ఎవరు ఊహించనంత భయంకరముగా ఉండును. ఈ యుద్ధం వలనే సంభవించే నష్టఫలములు కొన్ని తరాల వరకు కూడ సంక్రమిస్తూనే ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా మానవ జాతికి వివేకంను, ఆలోచన జ్ఞానంను ప్రసాదించవలెనని దుఆ చేయుచున్నాము. ప్రసాదించునని నమ్మకంను కల్గి యున్నాము.

చివరిలో హుజూర్ అన్వర్ ఈ విధముగా ప్రసంగించిరి: అల్లాహ్ తాలా ప్రతి ధర్మమునకు, ప్రతి జాతికి ఇతర ధర్మముల, ఇతర జాతుల హక్కులను చెల్లించు భాగ్యము కల్గించు గాకా!, అన్ని రకాల అన్యాయముపై న్యాయమునకే విజయము చేకూర్చుగాకా!, ప్రతి ఒక్కరు తమ సృష్టి కర్తను గుర్తించాలని నేను దుఆ చేయుచున్నాను. అంతేగాకా దేవుడే సర్వ లోకాలను పోషించువాడని మరియు అతడు అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి అనే నమ్మకం కూడ వారికి కల్గుగాకా!, అంతేగాకా అతడు అన్ని ధర్మాల వారిని, అన్ని కులాల వారిని ఐక్యమత్యముగా ఈ ప్రపంచములో జీవనం కొనసాగించాలని కోరుకుంటున్నాడు. మానవులందరు అతని ప్రేమ, దయా, అనుగ్రహంల వలన పరస్పరం ఏకమై సు:ఖ ప్రధమైన జీవితంను గడుపు గాకా!, దేవుడు ఈ స్పూర్తి ప్రపంచమంతట వ్యాపించునట్లు చేయుగాకా!, మనము మన జీవితంలో స్వచ్ఛమైన సు:ఖ శాంతులను చూసువారలుగా దేవుడు చేయుగాకా!,ఈ పదాలతోనే నేను మరొక సారి ఇక్కడికి వచ్చినందుకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాను. మీ అందరికి చాలా చాలా కృతజ్ఞతలు.

హుజూర్ అన్వర్ గారి ఈ ప్రసంగము 6:18 ని॥ వరకు కొనసాగినది. హుజూర్ అన్వర్ గారి ప్రసంగం ముగియగానే సభికులందరు చప్పట్లు కొట్టుచు వారి వారి ఆహా భావాలను వ్యక్తపర్చిరి.

ఆ తరువాత హుజూర్ గారు దుఆ చేయించిరి. దుఆ తరువాత రాత్రి భోజనంను వడ్డించడం జరిగినది. అతిథులందరు హుజూర్ అన్వర్ గారి సమక్షంలో భోజనం చేసిరి.

భోజనం తరువాత అతిథులు ఒక్కొక్కరుగా హుజూర్ గారిని కలవసాగిరి. అతిథులందరు హుజూర్ గారితో ఫోటో దిగినారు. హుజూర్ అన్వర్ ప్రతి ఒక్కరితో ముచ్చటించిరి. అతిథులందరితో ముచ్చటించు ఈ కార్యక్రమము సుమారు ఒక గంట 20 నిమిషాల వరకు కొనసాగినది.

( ఆధారము బదర్ వార పత్రిక జనవరి 19, 2017)

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz